RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

సంపుటి : 18 | సంచిక : 171 | Vol : 18 | Issue : 171

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

వరంగల్, గురువారం 3 సెప్టెంబర్ 2026
Warangal, Thursday 3 September 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00

Published From Warangal : Circulated in Hyderabad, Rangareddy, Warangal, Khammam, Nalgonda, Medak, Karimnagar, Nizamabad & TG All Districts



WANTED

పీపుల్స్ డైరీ దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

సెంటర్లు
- హనుమకొండ
- కరీంనగర్
- భూపాలపల్లి
- పెద్దపల్లి/రామగుండం
- జనగామ
- మహబూబాబాద్
- హైదరాబాద్
- నిజామాబాద్

Cell : 9493019044
9618509859



www.epaper.peoplesdairynews.com
www.peoplesdairynews.com


## జీఎస్టీకి హైదరాబాదే వెన్నుముఖ



- రాష్ట్రంలో 69 శాతం పన్ను చెల్లింపుదారులు నగరంలోనే
- ఆగస్టులో 91 శాతం వసూళ్లు నగరం నుంచే..!


**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ :** తెలంగాణ వాణిజ్య పన్నుల ఆదాయంలో హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తోంది. రాష్ట్రంలో నమోదైన జీఎస్టీ పన్ను చెల్లింపుదారుల్లో సుమారు 69 శాతం మంది హైదరాబాద్‌లోనే ఉన్నారు. ఆగస్టు నెలలో రాష్ట్ర మొత్తం జీఎస్టీ వసూళ్లలో నగరం ఏకంగా 91.1 శాతం వాటాను నమోదు చేసింది. హైదరాబాద్‌లో ఆగస్టు జీఎస్టీ వసూళ్లు గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే 20.53 శాతం పెరిగి రూ.3,956 కోట్లకు చేరాయి. రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ గణాంకాల ప్రకారం తెలంగాణలో సుమారు 5.8 లక్షల మంది జీఎస్టీ పన్ను చెల్లింపుదారులు నమోదై ఉన్నారు. (మిగతా 10లో...)

## 125 ఏండ్ల రికార్డ్ బ్రేక్

- 1901 తర్వాత ఆగస్టు అత్యంత వేడి నెల..
- దేశంలో కరెంట్ వాడకం ఆల్ టైమ్ హై!

**పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ :** ఆగస్టు నెల అంటేనే వర్షాలు, పచ్చదనంతో ప్రశాంతంగా ఉండాల్సిన సమయం. కానీ, ఈ ఏడాది పరిస్థితి బొత్తిగా మారపోయింది! భానుడి భగభగలకు 125 సంవత్సరాల వాతావరణ చరిత్ర తలకిందులైంది. పగలు, రాత్రి అనే తేడా లేకుండా ఉష్ణోగ్రతలు అమాంతం పెరిగిపోవడంతో దేశవ్యాప్తంగా కరెంట్ వాడకం అనూహ్యంగా పెరిగింది. ఫలితంగా గత ఐదేళ్లలోనే ఎన్నడూ లేని విధంగా ఆగస్టు నెలలో విద్యుత్ వినియోగం సరికొత్త రికార్డులను తిరగరాసింది. ఒకవైపు రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు, మరోవైపు ఏకిపారేస్తున్న విద్యుత్ డిమాండ్‌తో దేశంలోని విద్యుత్ సరఫరా వ్యవస్థ తీవ్రమైన ఒత్తిడికి గురవుతోంది.

(మిగతా 10లో...)



# తగ్గేదేలే..!



- మళ్లీ కాక రేపిన మంత్రి వ్యాఖ్యలు...
- ముందు సీఎంపైనే చర్యలు తీసుకోండి...
- పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటానని ఎలా ప్రకటిస్తారు?
- ఎమ్మెల్యే అభ్యర్థిని ముందే డిసైడ్ చేస్తారా..?
- మంత్రులందరిపైనా అవినీతి ఆరోపణలు...
- చాలా మంది నాయకులు పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడారు...
- బీసీ బిడ్డనైనందుకే నాపై కక్ష : సురేఖ సంచలన వ్యాఖ్యలు

10లో

## దేనికైనా రెఢీ అన్నట్లు సురేఖ సంకేతాలు

10వ పేజీలో..

## కాంగ్రెస్ వెయ్యి రోజుల పీడ...

- రైతులు నీళ్లడిగితే రక్తం పారిస్తున్నారు
- ఉద్యోగాలు అడిగితే బావిలో దూకమంటున్నారు
- రేవంత్ రెడ్డిపై కేటీఆర్, హరీశ్ ఫైర్...
- కాంగ్రెస్ పార్టీ మోసాలపై బీఆర్ఎస్ చార్జ్‌షీట్ విడుదల



**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పగ్గాలు చేపట్టి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ఒక చార్జ్‌షీట్ విడుదల చేసింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్‌రావుతో కలిసి తెలంగాణ భవన్‌లో ఈ చార్జ్‌షీట్‌ను విడదుల చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్, హరీశ్‌రావు ఇద్దరూ కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు రేవంత్ రెడ్డి పాలనపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. రాష్ట్ర సంపాదన కోసం మంత్రులు, ముఖ్యమంత్రి తన్ను కుంటున్నారని ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణకు పీడ దినాలు

(మిగతా 10లో...)

## మౌనం మర్మమేమిటో?



పీపుల్స్‌డైరీ మణుగూరు

10వ పేజీలో..

- వార్తలు వచ్చినా అధికారుల నిశ్శబ్దం...
- సింగరేణి స్థలంలో ప్రైవేట్ లారీలు
- ఎవరి అనుమతితో యార్డుగా వాడుతున్నారు
- నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న సింగరేణి అధికారులు
- చర్యలు మాత్రం శూన్యం!
- నోటి మాట అనుమతేనా... లిఖితపూర్వక ఉత్తర్వులు ఎక్కడ?
- సింగరేణి ఆస్తుల పరిరక్షణపై నిర్లక్ష్యమా?

## నిబంధనలు బేఖాతర్..



పీపుల్స్‌డైరీ, నిఘా టీం (వరంగల్)

10వ పేజీలో..

### రోడ్డు ఆక్రమించి వాణిజ్య భవన నిర్మాణం

- అనుమతులు లేకుండా పనులు?
- ఖమ్మం ప్రధాన రహదారిపై అక్రమ కట్టడం
- జీడబ్ల్యూఎంసీ అధికారులతో బిల్డర్ కుమ్మక్కు
- హాస్టల్ వసతికి నాలుగు అంతస్తుల మేడ
- నోటీసులు జారీ చేశామంటున్న అధికారులు
- అయినప్పటికీ బహుళ అంతస్తు కట్టడం కొనసాగింపు
- చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- కమిషనర్ దృష్టిసారించాలని వేడుకోలు

## యూనియన్ బ్యాంకులో దళారుల దందా?

- వ్యవసాయ, గోల్డ్ రుణాల రెన్యువల్ పేరుతో వసూళ్లు?
- లక్షకు రూ.2వేల వరకు కమీషన్ వసూలు...?
- ఆరోపిస్తున్న రైతులు



కేసముద్రం, సెప్టెంబర్ 2 (పీపుల్స్ డైరీ) : కేసముద్రంలోని యూనియన్ బ్యాంకులో వ్యవసాయం, గోల్డ్ రుణాల రెన్యువల్ వ్యవహారంలో దళారుల దందాపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వ్యవసాయం, గోల్డ్ రుణాలు తీసుకున్న రైతులు, ఖాతాదారుల అవసరాలను ఆసరాగా చేసుకుని కొందరు మధ్యవర్తులు బ్యాంకు పరిసరాల్లో చురుగ్గా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. వ్యవసాయం, గోల్డ్ రుణాల రెన్యువల్ చేయిస్తామంటూ ఒక్కో లక్ష రూపాయలకు సుమారు రూ.2 వేల వరకు కమీషన్ వసూలు చేస్తున్నారని బాధితులు చెబుతున్నారు.

**బ్యాంకు చుట్టూ మధ్యవర్తులే?**

రుణాల రెన్యువల్, పత్రాల పరిశీలన, బ్యాంకు ప్రక్రియల పేరుతో కొందరు దళారులు రైతుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా, వ్యవసాయం, గోల్డ్ రుణాల రెన్యువల్ కోసం వచ్చే (మిగతా 10లో)

RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

సంపుటి : 18
సంచిక : 171
Vol : 18
Issue : 171



Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

వరంగల్, గురువారం 3 సెప్టెంబర్ 2026
Warangal, Thursday 3 September 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00





WANTED
పీపుల్స్‌డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సెంటర్లు
◆ హనుమకొండ ◆ కరీంనగర్
◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం
◆ జనగామ ◆ మహబూబాబాద్
◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్
Cell : 9493019044
9618509859



www.epaper.peoplesdairynews.com
www.peoplesdairynews.com

Published From Warangal : Circulated in Hyderabad, Rangareddy, Warangal, Khammam, Nalgonda, Medak, Karimnagar, Nizamabad & TG All Districts


## 'నేను సీఎం అయ్యే టైం వస్తే

# బ్రహ్మదేవుడు కూడా ఆపలేడు

### కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : కాంగ్రెస్ సీనియర్ నేత, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేసిన తాజా వ్యాఖ్యలురాష్ట్ర రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారాయి. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో మరోసారి కలకలం రేపుతున్నాయి. ముఖ్యమంత్రి పదవిపై తన ఆకాంక్షను పరోక్షంగా వ్యక్తం చేస్తూ.. సమయం వచ్చినప్పుడు తనను ఎవరూ ఆపలేరని ఆయన వ్యాఖ్యానించారు.

తనకు పదవులపై వ్యక్తిగత ఆశ లేదని చెబుతూనే రాజగోపాల్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. సమయం వచ్చినప్పుడు దేవుడి దయతో వచ్చే పదవులను ఎవరూ అడ్డుకోలేరని అన్నారు. తాను భవిష్యత్తులో ముఖ్యమంత్రి అవుతాననే ధీమాను వ్యక్తం చేసిన ఆయన.. ఆ సమయం వస్తే బ్రహ్మదేవుడు కూడా తనను ఆపలేదని వ్యాఖ్యానించారు. తనకు ఏ పదవి వచ్చినా అది వ్యక్తిగత గౌరవంగా భావించబోనని.. సామాన్యుడికి దక్కిన బాధ్యతగా భావిస్తానని రాజగోపాల రెడ్డి చెప్పారు. పేద ప్రజలకు సేవ చేయడమే తన రాజకీయ లక్ష్యమని పేర్కొన్నారు. పదవిని కిరీటంగా కాకుండా బాధ్యతగా భావిస్తానన్నారు.

ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి చేరుతున్న నాయకులపై కూడా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఇతర పార్టీల నుంచి నాయకులను ఆహ్వానించడాన్ని తాము వ్యతిరేకించడం లేదని పేర్కొంటూనే.. కొత్తగా పార్టీలోకి వచ్చిన వారు ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్‌లో పనిచేస్తున్న అసలు కార్యకర్తలను పక్కనబెట్టి పార్టీని తమ ఆధీనంలోకి తీసుకోవాలని చూస్తే మాత్రం ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. మా ఇంట్లోకి వచ్చి మమ్మల్నే వెళ్లగొడతామంటే బాగుండదు అంటూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై చర్చ జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీకి అధికారం రావడం కోసం 10 ఏళ్ల పాటు బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన అసలు కాంగ్రెస్ కార్యకర్తలకు న్యాయం జరగాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ కాంగ్రెస్‌ను కొందరు తమ ఆధీనంలోకి తీసుకోవాలని ప్రయత్నిస్తున్నారని సంచలన ఆరోపణలు గుప్పించిన రాజగోపాల్‌రెడ్డి.. తాను ఉన్నంత వరకు కాంగ్రెస్ పార్టీని ఎవరూ కబ్జా చేయలేరని తేల్చి చెప్పారు. మునుగోడులోనే కాకుండా తెలంగాణలోని అసలైన కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని.. వారికి తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రాహుల్‌గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురా వడమే తమ లక్ష్యమని చెప్పారు. తాను ప్రజా సమస్యలపైనే పోరాడుతున్నానని, పదవుల కోసం కాదని స్పష్టం చేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తనకు రాజకీయ స్ఫూర్తి అని రాజగోపాల్‌రెడ్డి తెలిపారు.





# రేషన్ లబ్ధిదారులకు గుడ్‌న్యూస్..

### 3 నెలల బియ్యం పంపిణీ గడువు పొడిగింపు

పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : తెలంగాణలో రేషన్ కార్డుదారులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా అందిస్తున్న మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ గడువును మరో ఐదు రోజుల పాటుపొడిగించింది. దీంతో ఇప్పటివరకు ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు సంబంధించిన బియ్యం కోటాను తీసుకోలేకపోయిన అర్హులైన లబ్ధిదారులకు మరికొంత సమయం లభించింది. తాజా నిర్ణయం ప్రకారం సెప్టెంబర్ 5వ తేదీ సాయంత్రం వరకు రేషన్ దుకాణాల్లో బియ్యం పంపిణీ కొనసాగనుంది.

వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు సంబంధించిన రేషన్ బియ్యం కోటాను ఒకేసారి పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఈ ప్రక్రియ ఆగస్ట్ 1వ తేదీన ప్రారంభమైంది. తొలుత ఆగస్ట్ 31వ తేదీ వరకు మాత్రమే బియ్యం పంపిణీ చేయాలని అధికారులు షెడ్యూల్ రూపొందించారు. ఒకేసారి 3 నెలల కోటా పంపిణీ చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాల వద్ద లబ్ధిదారుల రద్దీ పెరిగింది. దీంతో కొందరు కార్డుదారులు తమకు కేటాయించిన కోటాను నిర్ణీత సమయంలో తీసుకోలేకపోయారు.



మరోవైపు.. రాఖీ పౌర్ణమి సందర్భంగా పలువురు ప్రజలు తమ సొంతూళ్లకు వెళ్లారు. దీంతో రేషన్ దుకాణాలకు వెళ్లి బియ్యం తీసుకునే అవకాశం చాలామందికి లేకుండా పోయింది. చివరి రోజుల్లో రేషన్ షాపుల వద్ద రద్దీ కూడా పెరగడంతో పంపిణీ ప్రక్రియ పూర్తిస్థాయిలో జరగలేదు. ఈ పరిస్థితులను పరిగణనలోకి తీసుకున్న పౌరసరఫరాల శాఖ.. అర్హులైన ఏ ఒక్క లబ్ధిదారుడు కూడా మూడు నెలల బియ్యం కోటాను కోల్పోకూడదనే ఉద్దేశంతో గడువును పొడిగించింది.

తాజాగా పౌర సరఫరాల శాఖ తీసుకున్న నిర్ణయం ప్రకారం సెప్టెంబర్ 5వ తేదీ సాయంత్రం వరకు రేషన్ దుకాణాల్లో 3 నెలల బియ్యం కోటాను తీసుకునే అవకాశం ఉంటుంది. ఇప్పటివరకు రేషన్ సరుకులు తీసుకోని అర్హులైన కార్డుదారులు ఈ అదనపు గడువును సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. గడువు ముగిసిన తర్వాత బియ్యం పంపిణీపై మరింత అవకాశం ఉండకపోవచ్చని అధికారులు స్పష్టం చేస్తున్నారు. అందువల్ల ఇంకా కోటా తీసుకోని లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా సమీప రేషన్ దుకాణానికి వెళ్లి తమకు కేటాయించిన బియ్యాన్ని తీసుకోవాలని సూచించారు.

# గజం రూ.2.70 లక్షలు..

- కేపీహెచ్‌బీలో రికార్డు ధరలకు ప్లాట్ల వేలం
- రూ.47.14 కోట్ల ఆదాయం

పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో భూముల ధరలు మరోసారి తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఇప్పటికే కోకాపేట, గచ్చిబౌలి వంటి ప్రాంతాల్లో భూముల ధరలు భారీ స్థాయికి చేరిన విషయం తెలిసిందే. తాజాగా కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు (కేపీహెచ్‌బీ)లో నిర్వహించిన భూముల బహిరంగ వేలం కూడా రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో హాట్‌టాపిక్‌గా మారింది. కేపీహెచ్‌బీ 7వ ఫేజ్‌లోని 16 ఎంఐజీ ఓపెన్ ప్లాట్లకు బుధవారం నిర్వహించిన వేలంలో చదరపు గజం గరిష్ఠంగా రూ.2.70 లక్షలు పలికి.. అందర్నీ ఆశ్చర్యానికి గురి చేసింది.

కేపీహెచ్‌బీ 7వ ఫేజ్‌లోని 16 ఎంఐజీ ఓపెన్ ప్లాట్లకు తెలంగాణ హౌసింగ్ బోర్డు తాజాగా బహిరంగ వేలం నిర్వహించింది. ఈ వేలానికి ముందుగా చదరపు గజానికి కనీస ధరను రూ.1.60 లక్షలుగా నిర్ణయించారు. అయితే ప్లాట్లను దక్కించుకునేందుకు బిడ్డర్లు పోటీ పడటంతో ధరలు గణనీయంగా పెరిగాయి. వేలంలో ఒక ప్లాట్ చదరపు గజం రూ.2.70 లక్షలకు అమ్ముడైంది. మరో ప్లాట్‌కు గజం రూ.2.36 లక్షల ధర పలికింది. మరో 2 ప్లాట్లు చదరపు గజం రూ.2.06 లక్షల చొప్పున విక్రయం అయ్యాయి. దీంతో కేపీహెచ్‌బీ ప్రాంతంలో భూములకు ఉన్న డిమాండ్ మరోసారి స్పష్టమైంది.

ఈ బహిరంగ వేలంలో మొత్తం 19 మంది బిడ్డర్లు పాల్గొన్నారు. తమకు నచ్చిన ప్లాట్లను దక్కించుకునేందుకు వారు పోటీపడటంతో పలు ప్లాట్లు హౌసింగ్ బోర్డు నిర్ణయించిన కనీస ధర కంటే అధిక మొత్తానికి అమ్ముడయ్యాయి. వేలం పూర్తి అయ్యే సమయానికి 16 ప్లాట్లకు కలిపి చదరపు గజం సగటు ధర సుమారు రూ.1.79 లక్షలుగా నమోదైంది. ఈ ప్లాట్ల విక్రయం ద్వారా తెలంగాణ హౌసింగ్ బోర్డుకు సుమారు రూ.47.14 కోట్ల ఆదాయం సమకూరింది.

హైదరాబాద్‌లో కేపీహెచ్‌బీ ప్రాంతానికి ఇప్పటికే ప్రత్యేకమైన రియల్ ఎస్టేట్ గుర్తింపు ఉంది. నగరంలోని ప్రధాన ఐటీ, వాణిజ్య ప్రాంతాలకు రోడ్డు కనెక్టివిటీ, మెట్రో సహా రవాణా సదుపాయాలు, నివాస ప్రాంతంగా ఉన్న డిమాండ్ వంటి అంశాలు ఈ ప్రాంతంలో భూములకు విలువ పెరగడానికి కారణాలుగా కనిపిస్తున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా వివాదాలు లేని, అభివృద్ధి చెందిన లేఅవుట్లలోని ప్లాట్లకు కొనుగోలుదారుల నుంచి ఎక్కువ ఆసక్తి కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆధ్వర్యంలోని హౌసింగ్ బోర్డు నిర్వహించిన వేలంలో కూడా బిడ్డర్లు భారీగా ధరలు చెల్లించేందుకు ముందుకు రావడం ఆసక్తికరంగా మారింది.



## జనసేన ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులను కలిసిన

# జనసేన వీర మహిళా రేవతి

**పీపుల్స్‌డైరీ–తిరుపతి :** జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులను జనసేన వీర మహిళా రేవతి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులతో రేవతి చర్చించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు సమన్వయంతో పనిచేసి జనసేన అధినేత జన్మదిన వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని ఆమె ఆకాంక్షించారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని రేవతి పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని తెలిపారు.



# దామరంచపల్లి గ్రామంలో ఘనంగా ఇస్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**రేగొండ సెప్టెంబర్ 2 పీపుల్స్ డైరీ..** కొత్తపల్లి గోరి మండలం పరిధిలోని దామరంచపల్లి గ్రామంలో ఈ రోజు ఇస్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహిం చబడింది. గ్రామ జీపీవో ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ జిల్లెల్ల సామెల్ మరియు ఉప సర్పంచ్ శ్రీమతి మొట్టే రమాదేవి-మొగిళి ముఖ్య అతిథులుగా హాజరై అర్హులైన లబ్ధిదారులకు ఇస్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మొట్టే రమాదేవి మాట్లాడుతూ, పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన కుటుం బాలకు నాణ్యమైన సన్నబియ్యాన్ని అందిస్తూ ప్రజల ఆహార భద్రతకు పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇస్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పంపిణీ వ్యవస్థలో మరింత పారదర్శకత, వేగం మరియు సౌలభ్యం పెరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హ కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని ఉప సర్పంచ్ గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. లబ్ధిదారులు ప్రభుత్వం అందించిన ఈ స్మార్ట్ రేషన్ కార్డులను స్వీకరించి హర్షం వ్యక్తం చేశారు.

# ధరల నియంత్రణలో మోదీ సర్కార్ ఘోర వైఫల్యం




- నిత్యావసర ధరలు తగ్గించాలని మాస్ లైన్ ఆధ్వర్యంలో నిరసన
- సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆవుల అశోక్

**సింగరేణి,(కారేపల్లి) సెప్టెంబర్ 2 (పీపుల్స్ డైరీ):** నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ ఆకాశాన్నం టుతున్నాయని, పెరుగుతున్న ధరలతో సామాన్య ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆవుల అశోక్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి. ఝాన్సీ ఆవేదన వ్యక్తం చేశారు.పార్టీ జిల్లా కమిటీ పిలుపులో భాగంగా కారేపల్లి సెంటర్‌లో మాస్ లైన్ కార్యకర్తలు ప్రదర్శన నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంట నూనెలు, చక్కెర, బియ్యం, ఉప్పు, పప్పులు, కూరగాయల ధరలు భారీగా పెరిగాయని అన్నారు. మ-రోవైపు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు కూడా సామాన్యులపై అదనపు భారాన్ని మోపుతున్నాయని పేర్కొన్నారు.ధరల మంటను నియంత్రించడంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు విమర్శించారు. సామాన్య ప్రజల వంటింటి ఆర్థిక కష్టాలను తగ్గించేందుకు తగిన చర్యలు తీసుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం, ధరల పెరుగుదలకు వివిధ కారణాలను సాకుగా చూపుతోందని అన్నారు.కార్పొరేట్ నిల్వలపై చర్యలు తీసుకోవాలి,పంటల దిగుబడి తగ్గడం, వాతావరణ పరిస్థితులను సాకుగా చూపుతూ నిత్యావసర ధరల పెరుగుదలను సమర్థించడం సరికాదని వారు అన్నారు. పెద్ద కార్పొరేట్ సంస్థలు భారీగా వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ ఉంచడం వల్ల మార్కెట్‌లో కృత్రిమ కొరత ఏర్పడే పరిస్థితులను ప్రభుత్వం అరికట్టాలని డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించేందుకు ప్రభుత్వం తక్షణమే మార్కెట్ జోక్యం చేసుకోవాలని, అక్రమ నిల్వలు, కృత్రిమ కొరతపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.కోతుల బెడదను అరికట్టాలి. కారేపల్లి మండలంలో కోతుల బెడద తీవ్రంగా ఉందని, పంటలను నష్టపరచడంతో పాటు ఇళ్లలోకి ప్రవేశించి ప్రజలపై దాడులకు పాల్పడుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కోతుల నియంత్రణకు ప్రభుత్వం, అటవీ శాఖ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.అలాగే ఇందిరమ్మ ఇళ్లను నిర్ణీత సమయంలో పూర్తి చేసిన లబ్ధిదారులకు ఫైనల్ బిల్లులు చెల్లించకుండా పెండింగ్‌లో ఉంచడం వల్ల పేదలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పూర్తయిన ఇళ్లకు వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుగులోత్ తేజ నాయక్, మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, సహాయ కార్యదర్శి రాకేష్, అనుసూర్య, సత్తిరెడ్డి, దోమల సీత, శ్రీను, సక్రు, రావుల నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, బుచ్చయ్య, గుమ్మడి ఎర్రయ్య, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# ఊకే శిరీష కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- నిందితుడిని కఠినంగా శిక్షించి ఉరిశిక్ష విధించాలి
- ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు భాగ్యక్క డిమాండ్



**సింగరేణి,(కారేపల్లి) సెప్టెంబర్ 2 (పీపుల్స్ డైరీ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం చౌటుగూడెం గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజన నర్సింగ్ విద్యార్థిని ఊకే శిరీషను అత్యాచారం చేసి హత్య చేసిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి, నిందితుడిని వెంటనే అరెస్టు చేసి ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు) రాష్ట్ర నాయకురాలు భాగ్యక్క డిమాండ్ చేశారు.కారేపల్లి మండల కేంద్రంలోని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ శిరీష కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే అండగా నిలవాలని కోరారు. నిందితుడిపై ఎలాంటి జాప్యం లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకుని, బాధిత కుటుంబానికి సంపూర్ణ న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థులు, మహిళలు చదువు, ఉపాధి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, వారికి భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. మహిళలపై దాడులు, అత్యాచారాలు, హత్యలను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు.గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలు, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వ్యాపారాన్ని అరికట్టడంలో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలు, విద్యార్థుల భద్రత కోసం పోలీసు వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని కోరారు.శిరీష కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే కోటి రూపాయల ఆర్థిక సహాయం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, వ్యవసాయ భూమి అందించాలని భాగ్యక్క డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలిచి, వారికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.రాష్ట్రంలో సీసీ కెమెరాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్నప్పటికీ మహిళలు, విద్యార్థులకు పూర్తిస్థాయి రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలమవుతోందని ఆమె విమర్శించారు. శిరీష హత్య ఘటనపై వేగంగా విచారణ పూర్తి చేసి నిందితుడికి చట్ట ప్రకారం అత్యంత కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి శిరీష కుటుంబానికి న్యాయం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని ప్రగతిశీల మహిళా సంఘం తరపున భాగ్యక్క ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో కాంతక్క, కోటక్క, రాధా, సుశీల, బంగారి తదితరులు పాల్గొన్నారు.

# పెరిక్స్ పై ఇన్కమ్ టాక్స్ రద్దుకు అంగీకరించిన యాజమాన్యం

- సొంతింటి కల సహకారానికి మార్గం సుగమం
- ఏఐటీయూసీ పోరాట ఫలితమే కార్మికుల అగ్రిమెంట్ల సాధన
- ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్




**భూపాలపల్లి సెప్టెంబర్ 2 పీపుల్స్ డైరీ.**సింగరేణి కార్మికులకు పెరిక్స్ పై ఇన్కమ్ టాక్స్ రద్దుకు యాజమాన్యం అంగీకరించిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ తెలిపారు.కెటికె ఓసి 3 (యూ జి) గనిలో గేట్ మీటింగ్ నిర్వహించారు.కెటికె ఓసి యూ జి గనిలో పిట్ సెక్రటరీ ఎల్.శంకర్ అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్ ఎల్ సి మీటింగ్లో ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న కార్మికుల సమస్యలను 21 డిమాండ్లను యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. ఎంతో కాలం నుండి ఎదురుచూస్తున్న కార్మికుల సొంతింటి కల త్వరలోనే నెరవేరబోతుందని యాజమాన్యం సొంతింటి పథకం అమలుకు ఒప్పందం జరిగిందని పేర్కొన్నారు. కార్మికులు సొంత ఇల్లు నిర్మించుకోవడానికి సంబంధించిన అంశంపై అధ్యయనం చేసి, మరి కొన్ని నెలల్లో నివేదిక సమర్పించేలా అధ్యయన కమిటీని ఏర్పాటు చేయడానికి అంగీకరించారన్నారు. అలాగే 2016--17 జె ఎం ఈ టి లకు ఓవర్ మాన్ ప్రమోషన్లు కల్పించేందుకు అంగీకరించారన్నారు. ముఖ్యంగా కార్మికులు ఎదుర్కొంటున్న మారు పేర్ల సమస్యను పరిష్కరించేందుకు అంగీకరించారని తెలిపారు.ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు ఆర్థిక భరోసా: కార్మికుల సహజ మరణం సంభవించిన సందర్భాల్లో కార్మికుల కుటుంబాలకు బ్యాంకు, కంపెనీ ద్వారా మొత్తంగా ₹20 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించే విధంగా ఒప్పందం చేసుకున్నారని వివరించారు.

### 149 మంది డిపెండెంట్లకు ఆఫీస్ ఆర్డర్

పెండింగ్ లో ఉన్న149 మంది డిపెండెంట్లకు డిపెండెంట్ ఉద్యోగాలు ఇవ్వడం కోసం చర్చించడం జరిగిందన్నారు.కార్మికుల రక్షణకు సంబంధించిన పరికరములు ఇతర పని ముట్లు త్వరితగతిన అందించడానికి ఒప్పందం చేసుకున్నారని అన్నారు. మైనింగ్ స్టాఫ్, టెక్నికల్ స్టాఫ్, సూపర్వైజర్, మెడికల్ బోర్డు ఇట్లా అనేక సమస్యలపై యాజమాన్యం అంగీకరించినట్లు తెలిపారు. కార్మికుల పక్షాన నిత్యం నిరంతరం పోరాటాలు చేసేది ఏఐటీయూసీ గుర్తింపు సంఘం మాత్రమేనని అన్నారు. ఇతర సంఘాలు చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని రాబోయే రోజుల్లో యూనియన్ కు అండగా కార్మికులు నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ సుధాకర్ రెడ్డి, బ్రాంచ్ కమిటీ నాయకులు నూకల చంద్రమౌళి, ఆర్గనైజింగ్ సెక్రటరీ జగత్ రావు, ఓసి-3 పిట్ సెక్రటరీ కృష్ణా రెడ్డి, బ్రాంచి నాయకులు లింగయ్య,సోమిరెడ్డి, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి,హరీష్,పిట్ కమిటీ గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్,అసిస్టెంట్ పిట్ సెక్రటరీ మహేందర్ రావు, సీనియర్ నాయకులు లింగయ్య,నగేష్,శ్రీనివాస్,రాజేందర్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్షేమ పాలనకు చెరగని సంతకం వైఎస్సార్

### పేదల గుండెల్లో శాశ్వత స్థానం: గొర్రె కిరణ్‌కుమార్



**హసన్‌పర్తి, సెప్టెంబరు 2 (పీపుల్స్ డైరీ) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి (వైఎస్సార్) సంక్షేమ పాలనకు చెరగని సంతకంగా నిలిచారని గ్రేటర్ వరంగల్ హసన్‌పర్తి 66వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొర్రె కిరణ్‌కుమార్ అన్నారు. వైఎస్సార్ 17వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆయన ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్ మాట్లాడుతూ పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చారని కొనియాడారు. ప్రజల కోసం ఆయన చేసిన సేవలు, చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. వైఎస్సార్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు.కార్యక్రమంలో హసన్‌పర్తి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఎస్‌వీబీసీ, మైనారిటీ, మహిళా నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు వై ఎస్ ఆర్

### రేగొండ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పున్నం రవి..



**రేగొండ సెప్టెంబర్ 2 పీపుల్స్ డైరీ..**పేద ప్రజల పక్షణ ప్రజా పాలనా ఎలా ఉండాలో చూపించిన మహా నాయకుడు కీ, శే, లు వై ఎస్ రాజశేఖర్ రెడ్డి అని రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్నం రవి కొనియాడారు..ఈ మేరకు రేగొండ మండల కేంద్రం ఇందిరా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పున్నం రవి ఆధ్వర్యంలో స్వర్గీయ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి, వర్ధంతి సందర్భంగా అయన చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా రవి మాట్లాడుతు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రైతు బంధావుడు పేద ప్రజల ఆరోగ్య పరిస్థితిని అర్ధం చేసుకున్న మహా నాయకుడు అన్నారు. పేద ప్రజల కొరకు ఆరోగ్య శ్రీ, 108,లాంటి వైద్య సేవలు అందించిన అపద్భశీదవుడు అని పొగిడారు. నేటి నాయకులు వై ఎస్ రాజశేఖర్ రెడ్డి రాజకీయ చరిత్రను అలవర్చుకోవాలన్నారు.. పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళల సంక్షేమం కోసం ఆయన అమలు చేసిన అనేక పథకాలు నేటికీ ప్రజల గుండెల్లో నిలిచిపొయాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

# జనసేన ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులను కలిసిన జనసేన వీర మహిళా రేవతి



**తిరుపతి:** జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులను జనసేన వీర మహిళా రేవతి మర్యాదపూర్వ కంగా కలిశారు.ఈ సందర్భం గా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులతో రేవతి చర్చించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు సమన్వయంతో పనిచేసి జనసేన అధినేత జన్మదిన వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని ఆమె ఆకాంక్షించారు.పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని రేవతి పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ఆశయాలకు అనుగు ణంగా పనిచేస్తామని తెలిపారు.

# ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



**కమలాపూర్ ఆగస్టు 2 (పీపుల్స్ డైరీ ) :** దివంగత నేత ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై ఎస్ ఆర్ రాజశేఖరరెడ్డి 17 వర్థంతి రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయ చరిత్రలోనే చెరగని మైలురాయి గా నిలిచిన గొప్ప నేత ఈయన రాజకీయ ప్రస్థానంలో జలయజ్ఞం ద్వారా కోట్లాదిమంది రైతుల బతుకులకు కొత్త ఊపిరిని పోశాడు. అంతేకాకుండా ఫీజు రియంబర్స్మెంట్ ప్రవేశపెట్టి కోట్లాది మంది విద్యార్థుల బ్రతుకుల్లో వెలుగు నింపారు ఆరోగ్యశ్రీ సంక్షేమ పథకాలు, సాగునీటి ప్రాజెక్టుల వంటి ఈయన హయాంలోనే రూపుదిద్దు కున్నాయి. ఈయన రాజకీయ పరిపా లన పట్ల ప్రజలు ఇప్పటికీ గొప్పగా చెప్పుకొంటారు. వైయస్సార్ ఉమ్మడి రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో చిత్ర పటానికి పూలమాల పుష్పాలతో నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బొజ్జ భాను , జనరల్ సెక్రటరీ విష్ణుదాస్, వంశీచందర్ రావు,జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం దేవాలయ అభివృద్ధి, పునర్నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

- **కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి సెప్టెంబర్ 2 పీపుల్స్ డైరీ..** గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం దేవాలయ అభివృద్ధి, పునర్నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కాళేశ్వరం దేవాలయాన్ని సందర్శించి ఆలయ ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.. అనంతరం ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి, పునర్నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆర్ అండ్ బి, ఇరిగేషన్, దేవాలయ అధికారులతో పాటు సివిల్, స్టోన్ వర్క్ కాంట్రాక్టర్లతో కలిసి పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాల నాటికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. మే పునర్నిర్మాణ పనులు పూర్తయ్యేలా అధికారులు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రతి నెలా పూర్తి చేయాల్సిన పనులకు సంబంధించి స్పష్టమైన లక్ష్యాలు, టైమ్‌లైన్ రూపొందించుకొని, వాటి ప్రకారం పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. దేవాలయ నిర్మాణ పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దేవాలయ నిర్మాణంలో నాణ్యమైన కృష్ణ శిలలను తెప్పించి అవసరమైన కార్వింగ్ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రాతి పనులను వేగవంతం చేసేందుకు ముగ్గురు కాంట్రాక్టర్లతో పనులు కొనసాగించాలని, సివిల్ నిర్మాణ పనులను కూడా సమాంతరంగా వేగవంతం చేయాలని సూచించారు. పురాతన నిర్మాణాల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ పునర్నిర్మాణ పనులు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఆలయ చారిత్రక ప్రాధాన్యత, నిర్మాణ నాణ్యత, భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి పనిని పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు. ఆర్ అండ్ బి, ఇరిగేషన్, దేవాలయ అధికారులు, కాంట్రాక్టర్లు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలని, పనుల పురోగతిపై నిరంతరం సమీక్ష నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ ఈ రమేష్, పీఆర్ ఈఈ విద్యాసాగర్, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, దేవాలయ ఈఓ మహేష్, సివిల్, స్టోన్ వర్క్ కాంట్రాక్టర్లు, ఇరిగేషన్ మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోరి కొత్తపల్లి లో కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీతో బీ ఆర్ ఎస్ నిరసన



**రేగొండ సెప్టెంబర్ 2 పీపుల్స్ డైరీ..** భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి, గండ్ర జ్యోతి ఆదేశానుసారం గోరి కొత్తపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ చేశారు. బిఆర్ఎస్ మండల నాయకులు గ్రామంలో ఇంటింటికి వెళ్లి 1000 రోజుల కాంగ్రెస్ అసమర్ధ పాలన తెలిసేలా బాకీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.... ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో మోసపూరి తమైన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అని ప్రజలను మాయ చేసి ఓట్లు వేయించుకున్నారని అన్నారు కానీ అదే హామీల అమలులో మాత్రం వెయ్యి రోజులు పూర్తయిన కూడా అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. హామీల అమలు చేయకపోవటమే కాకుండా గత కేసీఆర్ ప్రభుత్వం పేద ప్రజల కోసం అందుబాటులోకి తెచ్చిన కేసీఆర్ కిట్, రైతు బీమా పథకాలను లేకుండా చేస్తుందని మండిపడ్డారు. మహిళలకు స్కూటీ లు, రూ. 2,500 మహాలక్ష్మి, ల్యాప్ టాప్స్ అందిస్తామని ఎన్నికల ముందు చెప్పిన కాంగ్రెస్ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిమ్మల శంకర్, గోరి కొత్తపల్లి టౌన్ మాజీ అధ్యక్షుడు రఘుసాల తిరుపతి, కానుగంటి శ్రీనివాస్, నీలాంబరం, గండ్ర యువసేన మండల అధ్యక్షుడు సుధనబోయిన సుమన్,చింతం కిరణ్, మాజీ సర్పంచ్ దండెబోయిన సంతోష్, గుండు సదానందం, మాదాసి సంజీవ రావు, బోయిన తిరుపతి, ఈర్ల పైడి, పసుల రాకేష్,దుమాల కిరణ్, ఈర్ల రాజు , కొలిపాక రాజు, కడపాక రమేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టరాజ్యంగా రైస్ మిల్లు నడుపుతున్న యజమాన్యం

- **గ్రామపంచాయతీ నిబంధనలు ఉల్లంఘిస్తూన..**
- **అనుమతులు లేకుండా కొత్త షెడ్డు నిర్మాణం**
- **ఎస్ఆర్ఎస్పీ కాల్వ కబ్జా..**
- **అధికారులకు సర్పంచ్, ఉప సర్పంచ్ హెచ్చరిక**
- **హమాలీల పేరిట రైతుల వద్ద దోపిడీ**



**కమలాపూర్ సెప్టెంబర్ 02 ( పీపుల్స్ డైరీ) :** కమలాపూర్ కేంద్రం లోని కానిపర్తి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి శ్రీశైలం మల్లన్న రైస్ మిల్లు అనుమతి లేకుండానే కొత్త షెడ్డు నిర్మిస్తూ యాజమాన్యం గ్రామ పంచాయతీ ఆదాయానికి గండికొడుతోందని హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలోని కానిపర్తి గ్రామ సర్పంచ్ కే.చేరాలు, ఉప సర్పంచ్ జనగాని చారి బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం రోజున పత్రికా ముఖంగా మాట్లాడుతూ.. 2020లో శ్రీశైల మల్లన్న రైస్ మిల్లు నిర్మాణం చేపట్టి, జనవరి 2021లో ప్రారంభించారని తెలిపారు. గత ఐదేళ్లుగా గ్రామ పంచాయతీకి ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన అసలైన పన్ను చెల్లించకుండా, కేవలం రూ. 904ల ఇంటి పన్ను (ఇంటి నెంబర్ 2-45/4) మాత్రమే కడుతున్నారని మండిపడ్డారు. గ్రామ పంచాయతీ నుంచి పలుమార్లు నోటీసులు పంపినా మిల్లు యాజమాన్యం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం శోచనీయమన్నారు. మరోవైపు మిల్లు నిర్వాహకులు ఎస్ఆర్ఎస్పీ కాల్వను కూడా కబ్జా చేశారని. ఆరోపించారు.

### విద్యుత్ శాఖ తీరుపై ప్రశ్నలు

గ్రామ పంచాయతీ నుంచి సరైన పన్ను వసూలు కాకుండా, అనుమతులు లేని బిల్డింగ్‌కు విద్యుత్ శాఖ అధికారులు 11 కేవీ ప్రత్యేక లైన్ వేసి, 24 గంటల పాటు 315 కేవీ విద్యుత్ కనెక్షన్ ఎలా ఇచ్చారో సమాధానం చెప్పాలని ఉప సర్పంచ్ చారి బాబు డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న యాజమాన్యంపై వాళ్లకు సహకరిస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేకపోతే న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు.

### రైతుల వద్ద దోపిడీ

రైస్ మిల్లుకు ధాన్యం తీసుకొచ్చే రైతుల వద్ద హమాలీలు రాత్రి వేళల్లో బస్తాకు రూ. 5, పగటి వేళల్లో రూ. 2 చొప్పున అక్రమంగా వసూలు చేస్తున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఈ దోపిడీపై మిల్లు ఓనర్‌ను ప్రశ్నించినా పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. రైతులను నిలువునా దోచుకుంటున్న రైస్ మిల్లు యాజమాన్యంపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకుని, గ్రామానికి, రైతులకు న్యాయం చేయాలని కోరారు.

# వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం-వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**హుజూరాబాద్, సెప్టెంబర్ 2 (పీపుల్స్ డైరీ) :**దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన ప్రజానాయకుడిగా చిరస్మరణీయుడని హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి రొంటాల సుహాసిని మనోజ్‌రావు అన్నారు. పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమంలో భాగంగా పార్టీ కార్యాలయం లో ఆయన చిత్రపటానికి సుహాసిని మనోజ్‌రావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైఎస్సార్ పేదలు, రైతులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్, మండల ప్రెసిడెంట్, మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మండల అధ్యక్షురాలు, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు, జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు, హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి, యూత్ కాంగ్రెస్, మహిళా నాయకురాళ్లు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానేతకు ఘన నివాళులు

### వైఎస్సార్ ఆశయాలే కాంగ్రెస్ పార్టీకి స్ఫూర్తి




**ఆళ్ళపల్లి సెప్టెంబర్ 2(పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి, మహానేత డా. వై.ఎస్. రాజశేఖ-రరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసం శ్రీకాంత్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాసం శ్రీకాంత్ మాట్లాడుతూ. “పేదవాడి కన్నీటిని తుడవడమే నిజమైన ప్రజా సేవ.. ప్రజల సంక్షేమమే ప్రభుత్వానికి అసలైన బాధ్యత” అనే ఆలోచనతో పరిపాలన సాగించిన మహానేత వైఎస్సార్ అని అన్నారు. రైతుల కోసం ఉచిత విద్యుత్, పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ, పేద విద్యార్థుల ఉన్నత విద్యకు ఫీజు రీయింబర్స్‌మెంట్, అత్యవసర వైద్య సేవలకు 108, 104 వంటి అనేక చారిత్రాత్మక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి కోట్లాది మంది పేద కుటుంబాలకు వైయస్సార్ భరోసాగా నిలిచారని వాసం శ్రీకాంత్ గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు మరియు,ఉల్లోజు భరత్ సోషల్ మీడియా ఇన్చార్జ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసం శ్రీనాథ్ ఆత్మ కమిటీ బూర్న రవి, ముప్పారపు రాము జనగం సాయి చీమల శేఖర్ మంద సాయిరాజ్ శ్రీరామ్ సంపత్ పాయం సత్యనారాయణ ఇర్ప నాగేష్ పాయం సూరయ్య రెడ్డి మల్ల రాజు కర్నపల్లి సుధాకర్ తులం ముత్తిలింగం తులం శ్రీను వల్లాల నాగేశ్వరరావు వార్డ్ మెంబర్ బూరుగడ్డ కృష్ణ మహిళా నాయకురాలు పానుగంటి మంగ పద్మ రాంబాయి చేరుకుమంగా తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలను ఖండించాలి

**ఎల్కతుర్తి సెప్టెంబర్ 2 పీపుల్స్ డైరీ :** భారతదేశం ప్రజాస్వామ్య, లౌకిక దేశమని, విభిన్న మతాలు, సంస్కృతులు, జాతులు కలిసిమెలిసి జీవిస్తున్న దేశమని అంబేద్కర్‌వాది సాతూరి రాజమౌళి గురువారం ఓ ప్రకటన లో తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను గౌరవిస్తూ, సర్వమతాలకు నిలయంగా ఉన్న మన దేశ ఐక్యతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపై ఉందన్నారు. అయితే కొందరు వ్యక్తులు దేశంలో విభేదాలు సృష్టించి, భారతదేశ ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. హమారా ప్రసాద్ అనే వ్యక్తి అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, ఆయన చేసిన వ్యాఖ్యలను ప్రతి బుద్ధిజీవి తీవ్రంగా ఖండించాలని సాతూరి రాజమౌళి పిలుపునిచ్చారు. దేశ సమైక్యత, సామాజిక సామరస్యాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు, ఆయన ఆశయాలు ఎప్పటికీ మరువలేనివని, ఆయనను అవమానించే లేదా కించపరిచే వ్యాఖ్యలను ప్రజాస్వామ్యవాదులు, బుద్ధిజీవులు ఖండించాలని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

# యూనిఫాంలు, స్పోర్ట్స్ డ్రెస్‌ల పంపిణీ



**సింగరేణి, (కారేపల్లి) సెప్టెంబర్ 2 (పీపుల్స్ డైరీ):** సింగరేణి మండలం అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని భిక్య తండా గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం నూతనంగా అందిస్తున్న యూనిఫాంలతో పాటు స్పోర్ట్స్ డ్రెస్‌లను పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మంకు చెందిన ఎవర్‌గ్రీన్ ప్రాజెక్ట్ రియల్ ఎస్టేట్ సంస్థ ఆర్థిక సహాయంతో పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లను అందజేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. స్పోర్ట్స్ డ్రెస్‌ల పంపిణీకి ఆర్థిక సహాయం అందించిన పర్సగాని నాగేశ్వరరావు, దావా సత్యనారాయణలకు అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే పాఠశాల హెచ్ఎం వనజరాణి, ఉపాధ్యాయురాలు శోభారాణి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారి విద్యాభివృద్ధి, సంక్షేమం కోసం చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండు ప్రవీణ్, ఎంఈఓ జయరాజు, పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, కాంప్లెక్స్ హెచ్ఎం సాల్మన్ రాజ్, హెచ్ఎం వనజరాణి, ఉపాధ్యాయురాలు శోభారాణి, డాక్టర్ బిందు, గ్రామ పెద్ద బిచ్చ నాయక్, వార్డు సభ్యులు మాలోత్ విజయ, వంకుడోత్ రమేష్, సీసీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

**గాంధీనగర్ గ్రామంలో వై ఎస్ 17వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు.**



**గణపురం:సెప్టెంబర్ 2 (పీపుల్స్ డైరీ) :** గాంధీనగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజ శేఖర రెడ్డి గారి 17వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగ హాజరైన గ్రామ సర్పంచ్ డాక్టర్ ఇంజపల్లి శ్రీనివాస్ మాట్లాడుతు మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి తన యాత్ర తో ఉమ్మడి రాష్ట్ర రైతన్న ల కష్టాలు తెల్సుకొని తాను ముఖ్య మంత్రి అవ్వగానే ఏక కాలం లో ఋణమాఫీ ఫీజు రీ ఎంబర్స్ మెంట్ 108 ఆరోగ్య శ్రీ ప్రధాత రైతులకు ఉచిత కరెంట్ లాంటి పతకాలు ప్రవేశ పెట్టి న మహానేత మన మధ్యలో లేక పోయిన వారి సేవలు చిర స్మరనీయం అని కొని యాడారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ డా: ఇంజపల్లి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంపటి భువన సుందర్ జిల్లా ఇ .సి సభ్యులు అప్పాల శ్రీనివాస్ గ్రామశాఖ అధ్యక్షులు పోతరాజు సురేష్ మాజీ సింగల్ విండో డైరెక్టర్ సెగ్గం శ్రీనివాస్ అన్నపూర్ణ ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు సెగ్గం రవికుమార్ మాజీ ఉపసర్పంచ్ లు మిట్టపల్లి సారంగపాణి కొండపర్తి శంకరమూర్తి సామల తిరుపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెక్కమ్ స్వామి పద్మశాలి సంఘం అధ్యక్షులు ముడుతనపెల్లి సమ్మయ్య మాదిగ జాగృతి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కుర్రి సుధాకర్ ప్రచార కార్యదర్శి ఇంజపెల్లి ప్రవీణ్ గ్రామ ప్రజలు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

# ఘనంగా వైఎస్ఆర్ 17 వ వర్ధంతి వేడుకలు



**వీణవంక సెప్టెంబర్ 03( పీపుల్స్ డైరీ) :** మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకొని మల్లారెడ్డిపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మల సమ్మన్న ముదిరాజ్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించారు. గ్రామస్తులకు స్వీట్లు పంపిణిచేశారు. ఈ సందర్భంగా టిపిసిసి సాంస్కృతిక సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ వైఎస్ఆర్ పేద ప్రజల కోసం ఎన్నో ప్రభుత్వ పథకాలను తీసుకొచ్చి వారి అభివృద్ధికి,పేద ప్రజల అభ్యున్నతికి వారి జీవితాన్ని అంకితం చేసారని వారి యొక్క సేవలను గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో గోనెల సమ్మన్న ముదిరాజ్, నిమ్మల సమ్మన్న ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ దూలం సమ్మన్నగౌడ్, మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, 93 వ బూత్ అధ్యక్షులు పల్లేర్ల కిరణ్, 94 వ బూత్ అధ్యక్షులు మాజీ ఉప సర్పంచ్ ముద్దసాని బిక్షపతి, 9వ వార్డ్ సభ్యులు గంధం ప్రశాంత్, డీలర్ కర్రె వెంకట నర్సయ్య, రాయణవేణి చంద్రయ్య,దూలం కిరణ్,మాజీ వార్డ్ సభ్యులు గోనెల సమ్మయ్య,అర్సం నాగేష్, దూలం వెంకటేష్, కర్రె రాజు, కర్రె కుమారస్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 1000 రోజుల కాంగ్రెస్ పాలనపై హుజూరాబాద్‌లో బీఆర్ఎస్ భారీ నిరసన

- 420 హామీలు -- 420 ఫిట్లు' ఫ్లెక్సీతో ఆందోళన.. 'కాంగ్రెస్ బాకీ కార్డు'తో ప్రచారం
- ఆరు గ్యారెంటీలు పచ్చి మోసం.. ప్రజలకు చెల్లించాల్సిన బాకీలు వెంటనే చెల్లించాలి: ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి



**హుజూరాబాద్, సెప్టెంబర్ 2 (పీపుల్స్ డైరీ):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తైన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 3,000 మంది నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా '420 హామీలు -- 420 ఫిట్లు' అనే భారీ ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం లి'కాంగ్రెస్ బాకీ కార్డు'లిను ప్రజలకు పంపిణీ చేస్తూ అమలు కాని హామీలపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో దేవుడి సాక్షిగా ప్రమాణాలు చేసి ప్రజలకు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. '100 రోజుల్లో హామీలు అమలు చేస్తాం' అంటూ ప్రజలకు నమ్మకం కల్పించి, ఇప్పుడు వెయ్యి రోజులు గడిచినా హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, తులం బంగారం, విద్యార్థినులకు ఉచిత స్కూటీలు, రైతు భరోసా, రూ.2 లక్షల రుణమాఫీ, వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్, వృద్ధులు, వితం తువులు, దివ్యాం గులకు పెంచిన పింఛన్లు, నిరుద్యోగ భృతి, విద్యా భరోసా కార్డు, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ వంటి హామీలను ప్రభుత్వం విస్మరించిందని ఆయన ఆరోపించారు. ప్రజలకు ప్రభుత్వం చెల్లించాల్సిన బాకీలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తన వైఖరిని మార్చుకుని ఎన్నికల హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వన్నాల శివాజీ, బీఆర్ఎస్ నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, సూరికొంటి రాజిరెడ్డి, కసరబోయిన రాజ్‌కుమార్, హరీష్, హేమంత్, కోటి తదితరుల ఎపాల్గొన్నారు.

# పండగల వేల సైబర్ మోసలా పట్ల అప్రమత్తంగా ఉండాలి

- గణేష్ ఉత్సవాల సందర్భంగా సైబర్ భద్రతపై అవగాహన పోస్టర్ల ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్.



**భూపాలపల్లి సెప్టెంబర్ 2 పీపుల్స్ డైరీ..** గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహన కల్పించేందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో రూపొందించిన "బీ ఇ సైబర్ స్మార్ట్ " అవగాహన పోస్టర్లను భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ, పండుగల సమయంలో సైబర్ నేరగాళ్లు వివిధ రకాల మోసాలకు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని లింకులు, క్యూ= కోడ్‌లు, ఫోన్ కాల్స్, మెసేజ్‌లను నమ్మవద్దని, వ్యక్తిగత మరియు బ్యాంకింగ్ వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని సూచించారు. గణేష్ ఉత్సవాలను ఆనందంగా జరుపుకోవడంతో పాటు సైబర్ భద్రతకు కూడా ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఎస్పీ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి నరేష్ కుమార్, సైబర్ సెక్యూరిటీ ఎస్పై శ్రీనివాస్, ఆర్ఎస్ఐ శివకుమార్, సైబర్ సెక్యూరిటీ వింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# హామీలు గాలికి.. కాంగ్రెస్ పాలన ఘోర వైఫల్యం

- వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన అట్టర్ ప్లాప్
- ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలులో ఘోర వైఫల్యం: సీపీఎం



**సింగరేణి,(కారేపల్లి)సెప్టెంబర్ 2 (పీపుల్స్ డైరీ):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయడంలో వెయ్యి రోజుల పాలన అట్టర్ ప్లాప్ అయిందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. బుధవారం సింగరేణి మండలంలోని సీపీఎం మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శుల సమావేశం పండగ కొండయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, అయితే వెయ్యి రోజులు గడిచినా హామీల అమలు పూర్తిస్థాయిలో జరగలేదన్నారు. రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, పెన్షన్ల పెంపు, కల్యాణలక్ష్మి--షాదీ ముబారక్ పథకాల పెంపు, నిరుద్యోగ భృతి, ఇందిరమ్మ ఇళ్లకు ఫైనల్ బిల్లుల చెల్లింపు, రెండో దశ ఇళ్ల నిర్మాణం వంటి హామీలు అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా సింగరేణి మండలానికి నీళ్లు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని, భూభారతి ద్వారా పేదల ఆధీనంలో ఉన్న 22ఏ పరిధిలోని భూములకు రక్షణ లేకుండా పోతోందని విమర్శించారు. ఆరు గ్యారంటీలతో పాటు 420 హామీలను కూడా ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో పెట్టుబడుల కోసం దేశ, విదేశాలు తిరుగుతూ ప్రజాధ నాన్ని వృథా చేస్తున్నారని ఆరోపించారు. అభివృద్ధి పనుల్లో, ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్లు, రోడ్లు, ప్రభుత్వ భవనాల నిర్మాణాల్లో పర్సంటేజీల వ్యవహారం జరుగుతోం దని, ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి యథేచ్ఛగా కొనసాగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎర్రజెండా ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి కే. నరేంద్ర, డివిజన్ కమిటీ సభ్యులు వజ్జ రామారావు, కే. ఉమావతి, రేగళ్ల మంగయ్య, అజ్మీర శోభన్ బాబు, జి. వెంకన్న, ఎం.డి. ఇస్మాయిల్, శాఖ కార్యదర్శులు కురసం శ్రీను, దార్ల బాబు, ఎజ్జు ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం..హుస్నాబాద్‌తో వారి ఉన్న అనుబంధం మరువలేనిది

- హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు



**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) సెప్టెంబర్ 2 :** అనంతరం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్డేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ వైఎస్సార్‌కు హుస్నాబాద్ ప్రాంతంతో ఉన్న అవినాభావ సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు. 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి దోహదపడిన చారిత్రాత్మక పాదయాత్ర సందర్భంగా వైఎస్సార్ హుస్నాబాద్‌కు వచ్చి ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారని తెలిపారు. అలాగే మాజీ కేంద్ర మంత్రి గులాం నబీ ఆజాద్‌తో కలిసి హుస్నాబాద్‌లో బస్సు యాత్ర కూడా నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. హుస్నాబాద్ ప్రజల సమస్యలపై వైఎస్సార్‌కు పూర్తి అవగాహన ఉండేదని, "హుస్నాబాద్ ప్రజల గుండెచప్పుడు లబ్ డబ్ కాదు... గౌరవెల్లి ప్రాజెక్టు వరద కాలువ" అంటూ ఈ ప్రాంత సాగునీటి అవసరాన్ని స్పష్టంగా ప్రస్తావించారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం హుస్నాబాద్‌కు వచ్చి గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి ఈ ప్రాంత అభివృద్ధికి బాటలు వేసారని తెలిపారు. వరద కాలువ ద్వారా హుస్నాబాద్ ప్రాంతానికి సాగునీరు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. అపర భగీరథుడిగా పేరుగాంచిన వైఎస్సార్ తన హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 74కు పైగా సాగునీటి ప్రాజెక్టులను ప్రారంభించి వ్యవసాయ రంగానికి కొత్త ఊపునిచ్చారని అన్నారు. ఆయన ప్రారంభించిన అనేక సంక్షేమ పథకాలను తరువాత వచ్చిన ప్రభుత్వాలు కూడా కొనసాగించడం ఆయన దూరదృష్టికి నిదర్శనమని పేర్కొన్నారు. జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధిపై వైఎస్సార్ ప్రత్యేక దృష్టి పెట్టారని, ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేసి పేద విద్యార్థులకు ఉన్నత విద్య అవకాశాలు కల్పించారని కొనియాడారు. ఈ ప్రాంతానికి చెందిన దివంగత బొమ్మ వెంకటేశ్వర్లు, సీపీఐ నేత చాడ వెంకటరెడ్డి, ప్రస్తుత రాష్ట్ర మంత్రి, హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్‌లతో వైఎస్సార్‌కు సన్నిహిత సంబంధాలు ఉండేవని పేర్కొన్నారు. వైఎస్సార్ ప్రజానాయకుడిగానే కాకుండా ఎంపీగా, పీసీసీ అధ్యక్షుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, అనంతరం ముఖ్యమంత్రిగా దేశ, రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని అన్నారు. మాట ఇచ్చి మడమ తిప్పని నాయకుడిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అనేక చారిత్రాత్మక పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచిత వైద్యసేవలు అందించడంతో పాటు 108 అత్యవసర అంబులెన్స్ సేవలు, 104 మొబైల్ వైద్య సేవలను ప్రారంభించి వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి విద్యార్థుల ఉన్నత విద్య కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని అమలు చేసి వేలాది మంది ఇంజినీర్లు, డాక్టర్లు, ఇతర వృత్తి నిపుణులుగా ఎదగడానికి అవకాశం కల్పించారని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయడంతో పాటు వృద్ధులకు పెన్షన్లు పెంచారని చెప్పారు. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ మాట్లాడుతూ వైఎస్సార్ ఆశయాలు, సేవలు నేటికీ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని, కాంగ్రెస్ కార్యకర్తలు ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ప్రజాసేవకు అంకితమవ్వాలని పిలుపునిచ్చారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెన్న రాజు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజాపాలన ప్రభుత్వం కూడా వైఎస్సార్ సంక్షేమ భావజాలాన్ని కొనసాగిస్తూ ప్రజల అభ్యున్నతి కోసం పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి ఎండి. హసన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు, సీనియర్ నాయకులు కోమటి సత్యనారాయణ, నాయిని రజిత, మున్సిపల్ కౌన్సిలర్లు కేశవేణి రమేష్, పూదరి వరప్రసాద్, గోపగోని శోభన్ గౌడ్, పిల్లి తిరుపతి, బొలిశెట్టి రాజు, వైద్యం కిరణ్ ప్రసాద్, భూక్య సంపత్ నాయక్, బూరుగు లత, కొండ రజిత, సావుల మంజుల, కో ఆప్షన్ సభ్యులు భూక్య సరోజన, సింగిల్ విండో ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత రైతు కూలీ సంఘం ఆళ్ళపల్లి మండల సమావేశం



**ఆళ్ళపల్లి సెప్టెంబర్ 2 (పీపుల్స్ డైరీ) :** మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో బుధవారం నాడు అఖిల భారత రైతుకు సంఘం కార్యవర్గ సమావేశం. కామ్రేడ్ కొమరం సత్యనారాయణ అధ్యక్షతన జరిగినది. సమావేశంలో ఆళ్ళపల్లి మండల ప్రధాన కార్యదర్శి పూనెం రంగయ్య, ఉపాధ్యక్షులు ఎమ్మెస్ గోపాల్, గొగ్గల బొజ్జయ్య, కార్యదర్శి నాగబోయిన రాంబాబు, గొగ్గిల గాదాలు బొమ్మర్ల వీరన్న.. పూనెం బతకయ్య, పూనెం రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం (గూ×ఖమీా) జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు చంద్రారెడ్డి (సాగర్) మాట్లాడుతూ, సెప్టెంబర్ 8 9 తేదీలలో మంచిర్యాలలో జరుగు రాష్ట్ర మహాసభలలో ఆళ్లపల్లి మండలం నుండి 12 మంది ప్రతినిధులు పాల్గొంటారు. అఖిలభారత మహాసభల సందర్భంగా సెప్టెంబర్ 28న, ఖమ్మంలో జరుగు బహిరంగ సభకు ఆళ్లపల్లి మండలం నుండి 300 మంది రైతులను కూలీలను కదిలించాలని మండల కార్యవర్గం నిర్ణయించినట్లు తెలియజేశారు... ఈ సంవత్సరం వర్షాలు సకాలంలో రాకపోవడం వలన పత్తి,మొక్కజొన్న, వరి పంటలకు తీవ్ర నష్టం జరగనుంది.. రైతులు ఆందోళన చెందుతున్నారు.. రైతులను ఆదుకొనుటకు అధికారులు తగిన ప్రణాళికను రూపొందించాలని కోరారు.. వన్ ఆఫ్ సెవెంటీ చట్టాన్ని సవరించాలని చేస్తున్న చర్చను ఏఐకేఎంఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది.. చట్టాలన్ని అమలులో ఉండగానే గిరిజనుల భూములకు రక్షణ లేకుండా పోతుంది.. ఈ సవరణ వలన ఏజెన్సీలోని భూములు కార్పొరేటర్లు కాజేస్తారు.. ఇప్పటికే కౌలు, లీజు, కాంట్రాక్టు పద్ధతులల్లో గిరిజన భూములు చేయగారి పోతున్నాయి.. ఆదివాసి సంఘాలు, యువతి యువకులు.. అఖిల భారత రైతు కూలీ సంఘం చేస్తున్న పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు.. ఆదివాసీల హక్కులు, భూముల రక్షణకై ఏఐకేఎంఎస్ తమ శ్రేణులను, ప్రజలను సమరశీల పోరాటాలకు సిద్ధం చేస్తున్నట్టు తెలియజేశారు..

# బావిపైకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు



**చిగురుమామిడి,సెప్టెంబర్ 02(పీపుల్స్ డైరీ) :** చిరుమామిడి మండల సుందరగిరి గ్రామ శివారులో వ్యవసాయ బావిపైకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు. కరీంనగర్ నుండి హుస్నాబాద్ కు ప్రయాణికులతో వెళ్తున్న ఆర్టీసీ బస్సు. త్రుటిలో తప్పిన భారీ ప్రమాదం,స్వల్ప గాయాలతో బయటపడ్డ ప్రయాణికులు.

# వై ఎస్సార్ సేవలు చిరస్మరణీయం.

**కోహెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శెట్టి సుధాకర్.**



**కోహెడ సెప్టెంబర్ 2 (పీపుల్స్ డైరీ) :** కోహెడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ వై ఎస్సార్ గారి 17వ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శెట్టి సుధాకర్ గారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శెట్టి సుధాకర్ మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు అని రాజకీయాల్లోకి చాలా మంది వస్తుంటారు పోతుంటారు కానీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప నాయకుడని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా పని చేసి ఉమ్మడి రాష్ట్రంలో తను పాదయాత్ర చేసి, అప్పుడున్న ఇందుర్తి నియోజకవర్గంలోనూ పాదయాత్ర చేసి ఈ ప్రాంత ప్రజల గుండె లబ్ డబ్ లబ్ డబ్ అని కొట్టుకోవడం లేదు వరద కాలువ వరద కాలువ అని కొట్టుకొంటుందని రైతాంగ సమస్యను గ్రహించిన రైతు పక్షపాతి అని అన్నారు, అది మాటలకే పరిమితం కాకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నూతనంగా ఏర్పడిన హుస్నాబాద్ నియోజకవర్గంలో గౌరవెల్లి ప్రాజెక్టు కు శంకుస్థాపన చేసి మాట ఇచ్చి మడమతిప్పని నాయకుడు అని నిరూపించుకున్నారు. నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేస్తే ఈ ప్రాంతం నుండి ప్రాతినిత్యం వహిస్తున్న శాసన సభ్యులు తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మరియు బీసీ సంక్షేమ సంఘం శాఖా మాత్యులు పొన్నం ప్రభాకర్ తిరిగి ఈ ప్రాజెక్టు ను ఒక రూప కల్పన చేసి న్యాపరమైన చిక్కులనుతొలగించి,నిరంతరం ఈ ప్రాజెక్టు పై సమీక్ష, సమావేశాలు నిర్వహించి వరద కాలువలో భూమిని కోల్పోయిన రైతాంగానికి చెక్కులు అందచేస్తూ ఈ ప్రాజెక్ట్ కు సహకరిస్తున్న ప్రతి రైతాంగానికి కృతజ్ఞతలు తెలియచేస్తూ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేసినటువంటి ఈ గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా నియోజక వర్గం లోని ప్రతి రైతాంగానికి నీళ్లు అందచేసే లక్ష్యంగా ముందు పెట్టుకొని వారి ఆశయాలకు అనుగుణం గానే ఈ ప్రజా పాలన ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్,డైరెక్టర్లు, సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు నివాళులు అర్పించారు.

# మరికల్ మండల బిజెపి కిషన్ మోర్చా అధ్యక్షుడిగా నరేష్ గౌడ్ ఎన్నిక



**నారాయణపేట, సెప్టెంబర్ 2 :** నారాయణపేట జిల్లాలో బీజేపీ పార్టీ మరికల్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షునిగా నరేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నరేష్ గౌడ్ మాట్లాడుతూ బిజెపి పార్టీ బలోపటానికి కృషి చేస్తానన్నారు. మరికల్ మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న రైతుల సమస్యలను దశలవారీగా పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం పార్టీ కార్యకర్తలు శాలువాల తో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మంగలి వేణుగోపాల్, భాస్కర్ రెడ్డి, రమేష్, సురేందర్, రాజేష్,నరేష్ గౌడ్,మధు, అశోక్,జగదీష్, నాగేష్, గంగాధర్, రాజు, మహేష్,శివ,నరేష్,దేవేందర్ గౌడ్, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త బ్రిడ్జిల నిర్మాణానికి సర్వే పనులు ప్రారంభం



**నారాయణపేట, సెప్టెంబర్ 2 :** ధన్వాడ: మండల కేంద్రంలో నిర్మించనున్న రెండు కొత్త బ్రిడ్జిలకు సంబంధించి బుధవారం సర్వే నిర్వహించారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి బ్రిడ్జిల నిర్మాణానికి సంబంధించిన ప్రదేశాలను పరిశీలించి, సర్వే పనులను చేపట్టారు. నారాయణపేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి గారి ఆదేశాల మేరకు ఈ సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీ ఈ ఈ ఉపేందర్ రెడ్డి, (ఏఈ ) తరుణ్ రెడ్డి, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు చిట్టెం మాధవ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జట్రం లక్ష్మయ్య, ఉప సర్పంచ్ పూజారి నర్సింహులు, చిట్టెం రాఘవేందర్ రెడ్డి, 9వ వార్డు మెంబర్ మల్లేష్ అరుణతో పాటు కురువ సంఘం పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు రైమన్ ఖాన్,సూరి గౌడ్, నరేందర్ గౌడ్, భాస్కర్ యువ నాయకులు కురుమూర్తి, నవీన్ చారి,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# 420 హామీలపై బీఆర్ఎస్ వినూత్న నిరసన

## 1000 రోజుల పాలనలో హామీల అమలు ఏదీ..? వొడితల సతీష్‌కుమార్ హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే




**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) సెప్టెంబర్ 2 :** హుస్నాబాద్, సెప్టెంబర్ 2: కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు బుధవారం హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో వినూత్న నిరసన చేపట్టారు. 420 హామీలను ప్రదర్శిస్తూ రూపొందించిన 420 అడుగుల భారీ ఫ్లెక్సీతో రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్లెక్సీలో పొందుపరిచిన ఎన్నికల హామీలను స్థానికులకు మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ వివరించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారెంటీల పేరుతో ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిందని అన్నారు. అయితే 1000 రోజుల పాలన పూర్తయినా ఇచ్చిన హామీల్లో అనేకం అమలుకు నోచుకోలేదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు. 6 గ్యారెంటీల అమలు ఏమైందని, 13 డిక్లరేషన్ల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని ప్రజలకు గుర్తుచేస్తూ, ఒక్కో హామీ అమలు కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి రావచ్చేమో కానీ ప్రజల ప్రశ్నల నుంచి తప్పించుకోలేరన్నారు. ప్రజల సమస్యలు, హక్కుల కోసం బీఆర్ఎస్ ఎప్పుడూ ముందుండి పోరాడుతుందని, ప్రతిపక్షంగా ప్రజల గొంతుకగా నిలిచి ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తీసుకొస్తామని చెప్పారు. "మాట తప్పితే ప్రశ్నిస్తాం.. హామీ అమలు కాకపోతే నిలదీస్తాం.. ప్రజలకు అన్యాయం జరిగితే కొట్లాడుతాం.. ప్రతి హామీ నెరవేరే వరకు సమరం ఆపేది లేదు" అని సతీష్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ నిరసనలో బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# పచ్చదనంతోనే కాలుష్యానికి చెక్

**మెట్‌పల్లి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవంలో భాగంగా మెట్‌పల్లి పట్టణంలోని 7, 16, 26 వార్డుల్లో బుధవారం మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి వార్డు ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టి, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చని వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడంతోనే బాధ్యత పూర్తికాదని, అవి వృక్షాలుగా ఎదిగే వరకు సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు ధర్మపురి స్వరూప, అర్సె వనజ, బోడ్ల రమేష్, నాయకులు వేణుగోపాల్, మురళి, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ విష్ణువర్ధన్ రెడ్డి, వార్డు అధికారులు, సిబ్బంది, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు

# సైదాపూర్‌లో ఘనంగా కాంగ్రెస్ ప్రభుత్వ 'వెయ్యి' రోజుల సంబరాలు

- బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు
- పేదల పక్షపాతిగా రేవంత్ సర్కారు పాలన
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చాడ కొండల్ రెడ్డి



**సైదాపూర్ సెప్టెంబర్ 2 ( పీపుల్స్ డైరీ ) :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం విజయవంతంగా వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా సైదాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బుధవారం ఘనంగా సంబరాలు నిర్వహించారు. పాత బస్టాండ్ ఆవరణలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు చాడ కొండాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఎంసీ చైర్మన్ దొంత సుధాకర్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి, ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుని తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో కొండాల్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ పదేళ్ల నియంతృత్వ, కుటుంబ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో తీవ్రంగా వెనుకబడిందని ధ్వజమెత్తారు. గత పాలకులు ప్రజాధనాన్ని ఇష్టారీతిన దోచుకుని రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని మండిపడ్డారు. నిరుద్యోగులను మోసంచేసి, రైతులను పట్టించుకోకుండా అరిగోస పెట్టారని విమర్శించారు. కేసీఆర్ సర్కారు చేసిన తప్పులను సరిదిద్దుతూ, ఒకపక్క పాత అప్పులకు వడ్డీలు కడుతూనే.. మరోపక్క అభివృద్ధి, సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పరుగులు పెట్టిస్తోందని కొనియాడారు.

### సంక్షేమానికి పెద్దపీట..

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలనను పునర్నిర్మిస్తూ, సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదేనని కొండాల్ రెడ్డి అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూనే.. ఏకకాలంలో రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామన్నారు. కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, యంగ్ ఇండియా స్కూల్స్, రైతు భరోసా లాంటి అనేక పథకాలతో ఈ వెయ్యి రోజుల పాలన పేదల పక్షపాతిగా సాగిందని స్పష్టం చేశారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ కొత్త తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మిట్టపల్లి కిష్టయ్య, జిల్లా నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల (యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కిసాన్, మహిళా కాంగ్రెస్, సోషల్ మీడియా) నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న అమర ప్రసాద్ ను వెంటనే అరెస్టు చేయాలి




**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) సెప్టెంబర్ 2:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న అమర ప్రసాద్ ను వెంటనే అరెస్టు చేయాలని , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్న,,, దళిత ప్రజాసంఘాల నాయకులు.... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి కల్పిత నాయకుడని అనే పుస్తకం పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.... నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు విమర్శలు చేస్తున్న హమారా ప్రసాద్ పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.. తరతరాలుగా యుగ యుగాలుగా అంటరానితనం పెను ప్రమాదంలో దళిత జాతి సమాజం మగ్గుతున్నప్పుడు.. అగ్ని కణమై మండిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చదువు ద్వారానే ఈ సమాజాన్ని మార్చగలమనే అంశాన్ని గుర్తించి తను ఉన్నతమైన చదువులు చదువుకొని తన కుటుంబాన్ని భార్య పిల్లల సైతం కోల్పోయి సబ్బండ జాతుల అనగారిన వర్గాల వర్గాల కోసం బడుగు బలహీన ప్రజల కోసం ఒక లిఖిత పూర్వకంగా ప్రపంచ దేశాలు మెచ్చుకునే రాజ్యాంగాన్ని ఈ దేశానికి అందించినటువంటి మహాన–ుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అలాంటి మహనీయునిపై కల్పిత నాయకుడని అమర ప్రసాద్ అనే మూర్ఖుడు పుస్తకాన్ని రాయడం అనేది సిగ్గుచేటు అతనిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకత్వన డిమాండ్ చేస్తున్నాం. సామాజిక కులాలు వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తున్న అమర ప్రసాద్ ను కఠినంగా శిక్షించాలి... అపర మేధావి ప్రపంచ ప్రఖ్యాతి గాంచినటువంటి మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పని ఈ సందర్భంగా అంబేద్కర్ గురించి వాళ్ళు మాట్లాడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వేల్పుల ప్రశాంత్, ఎమ్మార్పీఎస్ నాయకులు పోర్నందుల సురేష్, ఇల్లందుల మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ ఆశయ సాధనలో ముందుకు సాగాలి

- మహానేతకు ఘన నివాళి
- సైదాపూర్‌లో ఉమ్మడి ఏపీ మాజీ సీఎం వర్ధంతి వేడుకలు




**సైదాపూర్ సెప్టెంబర్ 2 ( పీపుల్స్ డైరీ ) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి వర్ధంతిని సైదాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చాడ కొండాల్‌రెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజల సంక్షేమమే పరమావధిగా పాలన సాగించి, ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత వైఎస్సార్ అని కొనియాడారు. రైతులు, విద్యార్థులు, నిరుపేదల అభ్యున్నతి కోసం ఆయన చేసిన విశేష కృషి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజాసేవలో ముందుకు సాగడమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దొంత సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మిట్టపల్లి కిష్టయ్య, ప్యాక్స్ చైర్మన్ కొత్త తిరుపతి రెడ్డి, పార్టీ జిల్లా నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు పాల్గొన్నారు. అలాగే పార్టీ అనుబంధ సంఘాలైన యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కిసాన్, మహిళా కాంగ్రెస్, సోషల్ మీడియా విభాగాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# పదేళ్లు ప్రజలను మోసం చేసిన పార్టీకి కాంగ్రెస్‌ను విమర్శించే హక్కు లేదు

- బీఆర్ఎస్ ధర్నాలు చేయడం సిగ్గుచేటు:జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి నేరెళ్ల మహేందర్‌గౌడ్

**హుజూరాబాద్, సెప్టెంబర్ 2 (పీపుల్స్ డైరీ) :** పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలనపై ధర్నాలు, ఆందోళనలు చేయడం సిగ్గుచేటని జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి నేరెళ్ల మహేందర్‌గౌడ్ విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే ముందు గతంలో ఇచ్చిన హామీల అమలు పరిస్థితిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జమ్మికుంటలో జరిగిన బహిరంగ సభలో తనను గెలిపిస్తే రూ.1,000 కోట్లతో నియోజకవర్గాన్ని అద్దంలా మెరిపించేలా అభివృద్ధి చేస్తానని కౌశిక్‌రెడ్డి హామీ ఇచ్చారని, వెయ్యి రోజులు గడుస్తున్నా నియోజకవర్గానికి కనీసం రూ.1,000 కూడా తీసుకురాలేదని మహేందర్‌గౌడ్ ఆరోపించారు. అలాంటి పరిస్థితుల్లో రోడ్లపైకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు.

### క్యాంపు కార్యాలయంలో సీఎం ఫొటో పెట్టాలి

ఎమ్మెల్యే అధికారిక క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫొటోను తొలగించి, వెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫొటో ఏర్పాటు చేయాలని మహేందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. కేసీఆర్ ఫొటో పెట్టుకోవాలనుకుంటే ప్రభుత్వ అధికారిక క్యాంపు కార్యాలయాన్ని ఖాళీ చేసి, సొంత కార్యాలయంలో తనకు నచ్చిన ఫొటోలు పెట్టుకోవచ్చన్నారు. అధికారిక కార్యాలయంలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఫొటోలు ఉండాలని పేర్కొన్నారు.



### బీఆర్ఎస్ హామీలపై సమాధానం చెప్పాలి

బీఆర్ఎస్ పాలనలో దళిత ముఖ్యమంత్రి హామీ ఏమైందని, నిరుద్యోగ భృతి ఎందుకు అమలు చేయలేదని ఆయన ప్రశ్నించారు. పదేళ్ల పాలనలో ఎన్ని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి ఇచ్చారో, ఎంతమంది దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ చేశారో బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు వివరించిన తర్వాతే రోడ్డెక్కాలని అన్నారు. జిల్లా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత నిర్బంధ విద్య వంటి హామీల పరిస్థితి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతిపై ఆ పార్టీ నాయకులే పలు సందర్భాల్లో మాట్లాడుతున్నారని, అలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదమన్నారు.

### పథకాలపై తప్పుడు ప్రచారం చేయొద్దు

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను లబ్ధిదారులకు స్వయంగా అందజేస్తున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, పథకాలు అందడం లేదని మాట్లాడటం విడ్డూరంగా ఉందని మహేందర్‌గౌడ్ అన్నారు. అసెంబ్లీలో ఒకవైపు ఇసుక ట్రాక్టర్ల వల్ల రోడ్లు దెబ్బతింటున్నాయని ఫొటోలు ప్రదర్శిస్తూ, మరోవైపు ఇసుక దొరకక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మాట్లాడటం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.

### ప్రణవ్ కృషిని తన ఖాతాలో వేసుకుంటున్నారు

హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ మంత్రులు, ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ పనులు సాధిస్తున్నారని మహేందర్‌గౌడ్ తెలిపారు. అయితే ప్రభుత్వం, మంత్రులతో ప్రణవ్ చేసిన కృషితో వచ్చిన పనులను తానే చేసినట్లు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చెప్పుకుంటున్నారని ఆరోపించారు. కల్వల ప్రాజెక్టు, చెల్పూరు పెద్ద చెరువు రిపేర్ పనులు చేపడతామని గతంలో హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు వాటిని పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించి, చిల్లర మాటలు, చిల్లర ప్రచారం మానుకోవాలని కౌశిక్‌రెడ్డికి హితవు పలికారు. ఎన్నికల సమయంలో విలేకరులను మోసం చేసి దొంగ పట్టాలు ఇచ్చారనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారని, ఆ సమస్యలపై ప్రజలు రోడ్డెక్కే పరిస్థితి ఎందుకు వచ్చిందో కౌశిక్‌రెడ్డి సమాధానం చెప్పాలని మహేందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ హద్దులు దాటి మాట్లాడటం సరికాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తుంటే బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేకపోతున్నారని మహేందర్‌గౌడ్ విమర్శించారు. ఇప్పటికైనా రాజకీయ విమర్శలకు స్వస్తి పలికి నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలి.

# అభివృద్ధికి కేరాఫ్ కాంగ్రెస్ : ఎంపీ

## వెయ్యి రోజుల్లో అభివృద్ధి చేసి చూపించాం - ఎమ్మెల్యే మురళి నాయక్...

## అభివృద్ధి చూసి ఓర్వలేకనే అక్కసు - డిసిసి అధ్యక్షురాలు భూక్య ఉమా...



**కేసముద్రం, సెప్టెంబర్ 2 (పీపుల్స్ డైరీ) :** అభివృద్ధికి కేరాఫ్ కాంగ్రెస్ పార్టీ అని, రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడ్డాక పేదలకు అనేక సంక్షేమ ఫలాలు అందుతున్నాయని మానుకోట ఎంపీ బలరాంనాయక్ అన్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక 1000 రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, అవి అర్హులకు అందించినట్లు తెలిపారు. దళిత, గిరిజన, బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడ్డట్లు పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులను కడుతూనే, మరో పక్క ఎన్నికల హామీలను అమలు చేస్తూ ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని చెప్పారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డాక గత బీఆర్ఎస్ 10 ఏళ్ల కాలంలో చేయలేని అభివృద్ధిని 1000 రోజుల కాంగ్రెస్ పాలనలో చేసి చూపించామని స్థానిక ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. 1000 రోజుల పాలనలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డిదని చెప్పారు. రూ. 60 కోట్లతో మానుకోట మునిసిపాలిటీలో అభివృద్ధి కొనసాగుతుందని, సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణంతో పాటు అనేక పనులు జరుగుతున్నాయని తెలిపారు. రూ. 7 కోట్లతో బంధం చెరువు మినీ ట్యాంక్ బండ్‌గా, రూ. 2 కోట్లతో మున్నిరు వాగు వద్ద బతుకమ్మ, వినాయక నిమజ్జన ఘాట్, రూ. 9 కోట్లతో దాశరథి స్మృతి వనం నిర్మించనున్నట్లు తెలిపారు. త్వరలో 400 ఎకరాల్లో రూ. 1000 కోట్లతో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ప్రారంభం కానుందని, తద్వారా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. రూ. 350 కోట్లతో జిల్లా కేంద్రానికి ఓఆర్ఆర్ రాబోతుందని స్పష్టం చేశారు. కేసముద్రంలో రూ. 500 పండగల తోట అభివృద్ధి జరుగుతుందన్నారు. కేసముద్రం అభివృద్ధిపై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ... కేసముద్రం మండలంలో సుమారు రూ. 750 కోట్ల భారీ నిధులతో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి పనులు ఉరకలు వేస్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే గడీల రాజ్యం కాదని, ఇది పూర్తిగా 'ప్రజల రాజ్యం' అని స్పష్టం చేశారు. నరేందర్ రెడ్డి ప్రత్యేక చొరవతోనే కేసముద్రం నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు సమకూరాయని సమ్మయ్య గౌడ్ కొనియాడారు. కేసముద్రం మండల ప్రజలు వేం నరేందర్ రెడ్డికి ఎంపీ బలరాం నాయక్ ఎమ్మెల్యే మురళి నాయక్ రుణపడి ఉంటారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు ఝాన్సీ ఉమ, మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు జ్యోతి, అర్బన్ అధ్యక్షుడు మనపురపు అంజయ్య, మండల అధ్యక్షుడు తెల్లంకొండ శ్రీనివాస్, పలువురు సుబ్బయ్య, అశోక్, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 6న చిత్ర కళా పోటీలు..

**మట్టెవాడ, సెప్టెంబర్ 02 (పీపుల్స్ డైరీ):** బోనాలు, కృష్ణాష్టమి పండుగలను పురస్కరించుకొని సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ అండ్ హెల్పింగ్ సొసైటీ 44వ చిత్ర కళా పోటీలను ఈ నెల 6వ తేదీ ఆదివారం కాకతీయ యూనివర్సిటీ క్రాస్ రోడ్డులోని భారతి విద్యా భవన్ స్కూలులో ఉదయం 10 గంటలకు 5 విభాగాల్లో చిత్రకళా పోటీలు నిర్వహిస్తున్నట్టు అకాడమీ డైరెక్టర్ డాక్టర్ మంజుల సాగంటి తెలిపారు. రెండు గంటల్లో రెండు అంశాల పైన రెండు చిత్రాలు వేయవలసి ఉంటుందని, బోనాలు, కృష్ణాష్టమి పండుగలకు సంబంధించి చిత్రాలు వేయాల్సి ఉంటుందన్నారు. గెలుపొందిన వారికి 15 బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రాలు అందిస్తామని మంజుల తెలిపారు. పండుగల విశిష్టత తెలిసేలా ప్రత్యేక వేషధారణ పోటీలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అమ్మవారు, బోనం ఎత్తిన మహిళ, పోతురాజు, కృష్ణుడు, గోపిక ఇలా ప్రత్యేక వేషధారణలో చిన్నారులు పాల్గొనాల్సి ఉంటుంది. వీరికి నాలుగు విభాగాల్లో 12 బహుమతులు అందిస్తామన్నారు. చిత్ర కళల పట్ల ఆసక్తి ఉన్న వారు అధికసంఖ్యలో పాల్గొనాలని ఇతర వివరాలకు 8143643337 నెంబర్‌లో సంప్రదించవచ్చని మంజుల సూచించారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



**మట్టెవాడ, సెప్టెంబర్ 02 (పీపుల్స్ డైరీ) :** వాసవి వారోత్సవాల్లో భాగంగా వాసవిక్లబ్ వరంగల్ సెంట్రల్ అధ్యక్షులు వంగాల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో 2వ రోజు బుధవారం వరంగల్ పిన్నావారి వీధిలోని శారదా హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు శరత్ మాక్స్ విజన్ ఐ ఆసుపత్రి సౌజన్యంతో ప్రాజెక్ట్ చైర్మన్ దివ్వెల పూర్ణచందర్ సహకారంతో 200 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరాన్ని డిస్ట్రిక్ట్ గవర్నర్ మంచాల విజయ్ కుమార్ పర్యవేక్షించి నేత్ర పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండెంట్ గుముడవెల్లి సురేష్, ఐపిసి పాల సత్యనారాయణ, డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ (హెల్త్ క్యాంప్స్) దివ్వెల పూర్ణచందర్, ఆర్.ఎస్ ఉప్పల మల్లికార్జున్, శరత్ మాక్స్ విజన్ సిబ్బంది సాయి వినయ్, అశోక్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## సీఐగా బాధ్యతలు చేపట్టిన బాబు లాల్



**ఆత్మకూరు, సెప్టెంబరు 2 (పీపుల్స్ డైరీ) :** ఆత్మకూరు పోలీస్ స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా బాబు లాల్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. 2009 బ్యాచ్‌కు చెందిన ఆయన గతంలో గీసుకొండ, వరంగల్ ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్ విభాగాల్లో ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించారు. సమర్థవంతమైన అధికారిగా గుర్తింపు పొందిన ఆయన బదిలీపై ఆత్మకూరుకు వచ్చారు. ఈ సందర్భంగా బాబు లాల్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తానన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. నేరాల నియంత్రణకు చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. స్టేషన్ పరిధిలో ప్రజలు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని సూచించారు.

## క్షణికావేశం, సైబర్ మోసాలు యువతను నాశనం చేస్తున్నాయి

### - కేసముద్రం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజు




**కేసముద్రం, సెప్టెంబర్ 2 (పీపుల్స్ డైరీ) :** యువత క్షణికావేశానికి లోనవకుండా జాగ్రత్తగా ఉండాలని, లేకపోతే అనవసరంగా కేసుల పాలయ్యే ప్రమాదం ఉందని కేసముద్రం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజు హెచ్చరించారు. కళాశాలలో నిర్వహించిన యాంటీ డ్రగ్స్, సైబర్ నేరాల అవగాహన కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. సరదాగా ఫోన్ వాడకం ప్రమాదాలకు దారి తీస్తుందని, అనవసరమైన యాప్స్, ఆన్లైన్ గేమ్స్ వల్ల యువత అప్పుల పాలై తీవ్ర పరిణామాలకు గురవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. రమేష్ నాయక్, సలీం, ప్రవీణ్, రవి, రాజు, మంజుల, ప్రసాద్, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామీణ పేదలకు పొదుపు సంఘాలతో భరోసా

### ఆత్మకూరు చేయూత పొదుపు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సంగె రాజు



**ఆత్మకూరు, సెప్టెంబర్ 2(పీపుల్స్ డైరీ) :** సమాజంలో మానవుని జీవన విధానం మనుగడ కొనసాగాలంటే ప్రతి అంశం డబ్బులతో ముడిపడి ఉందని, గ్రామీణ పేదలకు పొదుపు సంఘాలతో భరోసా ఉంటుందని ఆత్మకూరు చేయుత పొదుపు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సంగె రాజు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ డబ్బును పొదుపుగా వాడుకోవాలనె ఉద్దేశంతో గ్రామీణ ప్రాంతాలలో పేదల ఆర్థిక అవసరాలు తీర్చుకొనుటకు పొదుపు సంఘాలను ఏర్పాటు చేసి కాలనీ లో ఉన్నటువంటి ప్రజలందరినీ సంఘంలో సభ్యులుగా చేర్పించి వారి ఆర్థిక అవసరాలకు ఎంతో తోడ్పాటును అందించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఆత్మకూరు గ్రామంలో చేయూత పొదుపు సంఘం ఏర్పాటు చేసి వారి నుండి ప్రతినెల పొదుపుల రూపంలో డబ్బులు సేకరించి సభ్యులు అకాల మరణం చెందినట్టయితే ఆర్థిక భారం ఆ కుటుంబం పై పడకుండా వారికి ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు తనుగుల బొక్కల సాంబయ్య అకాల మృతి చెందడం మూలంగా వారి నామిని అయినా తనుగుల ఎలిశమ్మ కు 5,000/ ఆర్థిక సహాయం అందించామన్నారు. అదేవిధంగా సంఘ సభ్యులు కొమ్ము చిన్ని అకాల మృతి చెందడం మూలంగా వారి నామిని అయిన కొమ్ము మరియమ్మ కు 5000/ ఆర్థిక సహాయం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో మంద రవి, మంద బిక్షపతి, కోగిల సారంగపాణి ,నాగెల్లి ఆంధ్రయ ,దయ్యాల రమేష్ , నత్తి రవి ,దరుగూరి రాజేందర్ ,వెలుమకంటి రవీందర్ ,తనుగుల శంకరు, తనుగుల నరేష్ ,నత్తి పెద్ద సుధాకర్ ,జన్ను సాంబయ్య, జన్నారపు రమేషు ,జన్నారపు రాజేందర్ ,మంద రమేషు ,పెరుమాండ్ల కొర్నేలు, నాగెల్లి సామేలు తదితరులు పాల్గొన్నారు




## టూరిస్ట్ సీఎం రేవంత్ రెడ్డి.. సర్కారా? సర్కస్సా?

### మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఫైర్

**మహబూబాబాద్. సెప్టెంబర్ 2 (పీపుల్స్ డైరీ) :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి బానోత్ శంకర్ నాయక్ తీవ్ర విమర్శలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. వెయ్యి రోజుల పాలనలో వందలాది అవినీతి కార్యకలాపాలు, లక్షల కోట్ల అప్పులు తప్ప ప్రజల కోసం ఏం చేశారని ప్రశ్నించారు. సర్కార్ నడుపుతున్నారా..? సర్కస్ నడుపుతున్నారా..? అని ఎద్దేవా చేశారు. ఢిల్లీ యాత్రలు చేసే టూరిస్ట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసాలు ప్రజలకు మొత్తం తెలిసిపోయాయని అన్నారు. మీరు దిగిపోయే కాలం దగ్గర పడిందని, రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా వద్దురా నాయనా కాంగ్రెస్ పాలన అంటూ ప్రజలు గొంతెత్తి నినదిస్తున్నారని అన్నారు. వెయ్యి రోజుల సమయం ఇచ్చామని, ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే ఎక్కడికక్కడ నిలదీస్తామని, ప్రజల పక్షాన నిలిచి మీ పని పడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నారాయణపురం రైతుల చిరకాల కల సాకారం

### 780 కుటుంబాలకు పట్టాదార్ పాస్ పుస్తకాలు



**కేసముద్రం, సెప్టెంబర్ 2 (పీపుల్స్ డైరీ) :** మండలం నారాయణపురం గ్రామానికి చెందిన 1,378 ఎకరాల భూమికి సంబంధించి ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న 780 మంది రైతుల పట్టాదార్ పాస్ పుస్తకాల సమస్యకు పరిష్కారం లభించింది. రైతుల సమస్య పరిష్కారానికి విశేషంగా కృషి చేసిన ఎమ్మార్వో వివేక్, డీటీ ఎర్రయ్య మరియు సహకరించిన అధికారులను కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, ధన్నసరి పీఏసీఎస్ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్ రావు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతుల సమస్యను పరిష్కరించేందుకు అధికారులు చూపిన ప్రత్యేక చొరవ, అంకితభావం అభినందనీయమన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న 780 కుటుంబాల్లో వెలుగులు నింపారని, రైతులకు భరోసా కల్పించారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అథారిటీ సభ్యులు రావుల మురళి, వేముల శ్రీనివాస్ రెడ్డి, గూగులోత్ నరేష్, గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## భూమి పట్టా కలిగిన రైతులందరికీ పీఎం కిసాన్ వర్తింపజేయాలి : ఎంసీపీఐయూ



**కేసముద్రం, సెప్టెంబర్ 2 (పీపుల్స్ డైరీ) :** కేసముద్రం మండలం అంబేద్కర్ సెంటర్ లో ఎంసీపీఐ(యూ) పార్టీ - ఏఐసీటీయూ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. భూమి పట్టా కలిగిన రైతులందరికీ పీఎం కిసాన్ పథకాన్ని వర్తింపచేయకపోవడాన్ని నిరసిస్తూ ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంసీపీఐయూ పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం 01-02-2019 వరకు భూమి పట్టా పొందిన రైతులకు మాత్రమే పీఎం కిసాన్ డబ్బులను ఖాతాల్లో జమ చేస్తోందని, 02-02-2019 తర్వాత నుండి 2026 వరకు పట్టా పొందిన అర్హులైన రైతులను పరిగణనలోకి తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ నుండి ఉన్న బీజేపీ కేంద్ర మంత్రులు, ఎంపీలు ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అర్హులైన రైతులందరికీ పథకం అమలయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ సాధన కోసం ఉద్యమాలను ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయూ జిల్లా కమిటీ సభ్యులు బొల్లోజు రామ్మోహన చారి, ఏఐసీటీయూ నుండి ఎండీ హబీబ్, మాచర్ల వెంకన్న, ఎడ్ల సంధ్య, పయ్యావుల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సేవలు సమాజానికి చిరస్మరణీయం

### జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. సత్యనారాయణ మూర్తి



**కేసముద్రం, సెప్టెంబర్ 2 (పీపుల్స్ డైరీ) :** కేసముద్రం మండలంలోని పెనుగొండ హైస్కూల్‌లో స్కూల్ అసిస్టెంట్ (మ్యాథ్స్) బద్దెపురి అంజయ్య పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. సత్యనారాయణ మూర్తి హాజరయ్యారు. కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డీఈఓ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి కేవలం ఉద్యోగం కాదని, సమాజ నిర్మాణంలో బాధ్యతాయుతమైన సేవా కార్యక్రమమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, టీపీటీఎఫ్ రాష్ట్ర, జిల్లా, మండల ప్రతినిధులు, సహచరులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు పాల్గొని బద్దెపురి అంజయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత, రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, జిల్లా అధ్యక్షులు బాలాష్టి రమేష్, ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్, చీకటి ఉపేందర్, కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్, ప్రధాన కార్యదర్శి నరసింహా రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఇంకా అందని యూనిఫామ్‌లు

### తల్లిదండ్రులు, విద్యార్థుల ఆవేదన - అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు

**కేసముద్రం, సెప్టెంబర్ 2 (పీపుల్స్ డైరీ) :** కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులకు ఇంకా యూనిఫామ్ లు అందకపోవడం పట్ల తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా రెండు జతల యూనిఫామ్ లు, పాఠ్యపుస్తకాలు అందిస్తామని ప్రకటించింది. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే పాఠ్యపుస్తకాలు అందినప్పటికీ, యూనిఫామ్ లు మాత్రం ఇప్పటివరకు పంపిణీ చేయలేదని తల్లిదండ్రులు వాపోతున్నారు. ప్రతిరోజూ ఒకే దుస్తులతో పాఠశాలకు రావాల్సి వస్తుండడంతో, ముఖ్యంగా వర్షాకాలంలో ఉతికిన బట్టలు ఆరక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఉపాధ్యాయులు చెబుతున్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వం ఇచ్చే యూనిఫామ్ లపైనే ఆధారపడతారని, వాటి కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి, వెంటనే అన్ని ప్రభుత్వ పాఠశాలలకు యూనిఫామ్ లు పంపిణీ చేసి, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.



# కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో మంత్రి తుమ్మల భేటీ..

## రఘునాథపాలెం మండలంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో డ్రైనేజీ అభివృద్ధికి రూ.110 కోట్లు మంజూరు చేయాలి..

**ఖమ్మం,సెప్టెంబర్ 2 (పీపుల్స్ డైరీ) :** ఢిల్లీ పర్యటనలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత-జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్‌ను బుధవారం కలిశారు. ఖమ్మం జిల్లాలో గ్రామీణ గృహ నిర్మాణం, మౌలిక వసతులకు సంబంధించిన పలు అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన--గ్రామీణ్ (పీమే-జి) కింద రాష్ట్రానికి మంజూరైన ఇళ్లలో తొలి దశలో రఘునాథపాలెం మండలానికి కేవలం 1,300 ఇళ్లు మాత్రమే మంజూరయ్యాయని మంత్రి తుమ్మల తెలిపారు. అయితే మండలంలో దాదాపు 9,000 ఎస్టీ కుటుంబాలు ఉన్నాయని, వీరితో పాటు ఇతర పేద, అర్హులైన కుటుంబాలకు కూడా సొంత ఇళ్ల అవసరం ఉందని వివరించారు. ఈ నేపథ్యంలో రఘునాథపాలెం మండలంలోని వాస్తవ గృహ అవసరాన్ని పరిగణనలోకి తీసుకుని, ఇప్పటికే మంజూరైన ఇళ్లకు అదనంగా 2,000 పీమే-జి ఇళ్లు మంజూరు అయ్యేలా చొరవ తీసుకోవాలని మంత్రి తుమ్మల కేంద్ర మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్‌ను కోరారు.



రఘునాథపాలెం మండలంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో డ్రైనేజీ అభివృద్ధికి రూ.110 కోట్లు మంజూరు చేయాలి..

ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలోని ఏజెన్సీ, గిరిజన గ్రామ పంచాయతీల్లో డ్రైనేజీ మౌలిక వసతులు సరిగా లేకపోవడంతో వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి తుమ్మల కేంద్ర సహాయ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అనేక గ్రామాల్లో వర్షపు నీరు వెళ్లేందుకు సరైన కాలువలు, డ్రైనేజీ వ్యవస్థలు లేకపోవడంతో నీరు ఇళ్ల పరిసరాల్లో, రోడ్లమీద నిలిచిపోతుందని, దీంతో పారిశుద్ధ్య సమస్యలతో పాటు ప్రజారోగ్య సమస్యలు కూడా తలెత్తుతున్నాయని వివరించారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో భౌగోళిక పరిస్థితులు, కొండలు--వాగులు, అధిక వర్షపాతం కారణంగా డ్రైనేజీ వ్యవస్థల అవసరం మరింత ఎక్కువగా ఉందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న మౌలిక వసతులు గ్రామాల అవసరాలకు సరిపోకపోవడంతో ప్రతి వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ సమస్యకు తాత్కాలిక పరిష్కారం కాకుండా శాశ్వత ప్రాతిపదికన డ్రైనేజీ వ్యవస్థలను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఏజెన్సీ, గిరిజన గ్రామ పంచాయతీల్లో అవసరమైన డ్రైనేజీ పనులు చేపట్టేందుకు రూ.110 కోట్ల నిధులను కేంద్రం నుంచి మంజూరు చేయాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. కేంద్రం నుంచి నిధులు సమకూరితే ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టి, వర్షపు నీటి నిల్వ, పారిశుద్ధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించవచ్చని కేంద్ర మంత్రి కి వివరించారు.



## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**మంచిర్యాల సెప్టెంబర్ 2 (పీపుల్స్ డైరీ) :** జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను బుధవారాం మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గంలో జనసేన పార్టీ రాష్ట్ర యువజన విభాగం నాయకులు సిద్ధూ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కన్నులపండువగా నిర్వహించారు. ఉదయం ఎనిమిది గంటలకే చెన్నూర్ లోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో పవన్ కళ్యాణ్ పేరు మీద ప్రత్యేక పూజ అర్చన,కార్యక్రమాలు ప్రారంభం కాగా, పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ ప్రజలకు మరింత సేవాభావంతో ముందడుగు వేయాలని మనసారా ప్రార్థించారు. ఆలయ పూజల అనంతరం చెన్నూర్ పాత బస్టాండ్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీ వద్ద పవన్ కళ్యాణ్ అనుకూలంగా జైకారాలు చేస్తూ అభిమానులతో ఆ ప్రాంతం కోలాహలంగా మారింది. ఈ వేడుకలలో జనసేన నాయకులు బాలు, శ్యామ్, నవీన్ గంధం, సాయి మామిడి, పొన్నం సాయి, రఘు, హరీష్, సాయి కిరణ్, ఆడేటి సాయికుమార్, ఆంజనేయ ప్రసాద్, ప్రశాంత్ తో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాజం పట్ల పవన్ చూపే బాధ్యత తమకు స్ఫూర్తి



**మణుగూరు, సెప్టెంబర్ 2 (పీపుల్స్ డైరీ) :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా పినపాక నియోజకవర్గ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు తమ అభిమానాన్ని సేవా కార్యక్రమం ద్వారా చాటుకున్నారు. మణుగూరు సి-టైప్‌లోని శ్రీ విద్యాభ్యాస ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్‌లో 100 మంది పిల్లలకు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అంటే తమకు కేవలం ఒక సినీ నటుడు మాత్రమే కాదని, ఆయన వ్యక్తిత్వం, సేవా భావం, సమాజం పట్ల ఆయన చూపించే బాధ్యత తమకు స్ఫూర్తి అని అభిమానులు పేర్కొన్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని భారీగా సంబరాలు నిర్వహించడం కంటే, పిల్లలకు భోజనం అందించడం వంటి సేవా కార్యక్రమాలు చేయడమే నిజమైన అభిమానానికి ప్రతీక అని తెలిపారు. కార్యక్రమంలో ఫ్యాన్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు లింగాల వెంకట్, అధ్యక్షుడు ముజాహిద్, వైస్ ప్రెసిడెంట్ తుంగల వెంకటేష్, ట్రెజరర్ సల్లూరి మధు, ఈవెంట్ ఆర్గనైజర్లు పవన్ కళ్యాణ్, బాలు, అనిల్, జంపుల వీరభద్రం తదితర అభిమానులు పాల్గొన్నారు.

## స్వర్గీయ రామకృష్ణకు నివాళులర్పించిన ఎంపీ



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 2 (పీపుల్స్ డైరీ) :** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర భద్రాచలంలో బుధవారం మధ్యాహ్నం ఐటీసీ రిటైర్డ్ ఉద్యోగి మాటిరెడ్డి రామకృష్ణ పార్థివదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు, కాంగ్రెస్ నాయకుడు యడవెల్లి కృష్ణల తోడల్లుడు రామకృష్ణ బుధవారం ఉదయం భద్రాచలం శాంతినగర్ నివాసంలో గుండెపోటుకు గురై మృతి చెందారు. కొత్తగూడెంలో పార్టీ కార్యక్రమంలో ఉన్న ఎంపీ రవిచంద్రకు సమాచారం తెలిసిన వెంటనే భద్రాచలం వెళ్లి స్వర్గీయ రామకృష్ణ భౌతికకాయాన్ని సందర్శించి పూలదండ వేసి శ్రద్ధాంజలి ఘటించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. దివంగత రామకృష్ణ సతీమణి రమాదేవి, కుమారుడు నితేష్, తోడల్లుళ్లు వనమా వెంకటేశ్వర రావు, యడవెల్లి కృష్ణ, వనమా రాఘవలను ఎంపీ రవిచంద్ర పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు వెంట కొత్తగూడెం మునిసిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ తదితరులున్నారు.

## దేశ సమగ్రతకు ప్రతిఒక్కరూ పాటుపడాలి



**ఏన్కూరు సెప్టెంబర్ 2 (పీపుల్స్ డైరీ) :** దేశం లోని ప్రజలు అందరూ సమైక్యంగా ఉండి మన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ మన దేశ సమగ్రతను కాపాడేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని విశ్వహిందూ పరిషత్తు మట మందిర్ప్రబంధక్ జాతీయ అధ్యక్షులు మూసాపేట రామరాజు ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ క్షేత్ర సంఘటన మంత్రి గుమ్మాల సత్యం అన్నారు..సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించే కార్యక్రమం లో బాగంగా బుధవారం మండల పరిధిలోని నాచారం యోగాశ్రమం లో గాయత్రి హోమాన్ని నిర్వహించి సంస్కృతి దీక్ష యజ్ఞాన్ని ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మన దేశ సంస్కృతి సాంప్రదాయాలను రూపుమాపడానికి దేశ సమగ్రతను దెబ్బతీసేందుకు దేశంలోకి కొన్ని విదేశీ శక్తులు చొరబడి కుయుక్తులు పన్నుతున్నారని అలాంటి శక్తుల వలలో పడి మన దేశాన్ని ధర్మాన్ని సంస్కృతి సాంప్రదాయాలను అగౌరవ పరచ వద్దని విదేశీ పాశ్చాత్య సంస్కృతి సాంప్రదాయాలకు అలవాటు పడకూడదని ఆయన తెలిపారు..ప్రతీ మనిషి లో చెట్టులో పుట్టలో దేవుడు ఉన్నాడని చెప్పే ధర్మం హిందూ ధర్మమని హిందూ ధర్మం మనుగడ సాగిస్తేనే మానవాళి మనుగడ ఉంటుందని అదే విశ్వహిందూ పరిషత్ చెపుతుందని వారు తెలిపారు. మన సంస్కృతి నీ కాపాడుకునేందుకు ప్రతిఒక్కరూ దీక్ష చేపట్టి సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని వారు కోరారు..ఈ కార్యక్రమంలో భాగ్యనగరం భాగ్యలక్ష్మి దేవాలయం అధ్యక్షురాలు శశికళ జిల్లా అధ్యక్షుడు బోనాల రామక్రిష్ణ యోగాశ్రమం నిర్వాహకులు మల్లేశం గురూజీ విశ్వహిందూ పరిషత్తు పెద్దలు చనుమోలు వెంకటేశ్వరావు రమాదేవి పాల్గొన్నారు



## పేదల గుండెల్లో చెరగని ముద్ర వైయస్సార్

**గణపురం, సెప్టెంబర్ 02 (పీపుల్స్ డైరీ) :** పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కాంగ్రెస్ పార్టీ గణపురం మండల అధ్యక్షుడు తాళ్లపల్లి భాస్కర్ రావు అన్నారు. వైయస్సార్ 17వ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం గణపురం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ.. రైతులకు ఉచిత విద్యుత్ అందించి వ్యవసాయ రంగానికి అండగా నిలిచిన ఘనత వైఎస్సార్‌కే దక్కుతుందన్నారు. విద్యుత్ బకాయిల రద్దుతో రైతులకు ఊరట కల్పించారని తెలిపారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు భరోసా కల్పించారని పేర్కొన్నారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చి వారి జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. వైఎస్సార్ చేసిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, ఉప సర్పంచ్ కృష్ణ, నాయకులు చోటే మియా, మామిళ్ళ మల్లికార్జున్, బత్తిని శివ శంకర్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మరువలేని మహానేత.. వైఎస్సార్

**ఖమ్మం, సెప్టెంబర్ 2 (పీపుల్స్ డైరీ) :** దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో ఎప్పటికీ ఉంటారని, మరువలేని మహానేత వైఎస్సార్ అని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. ఆ మహానేత వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం రాష్ట్ర మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి.. ఘన నివాళులు అర్పించారు. ఏదులాపురం మున్సిపాలిటీ రెండో వార్డు పరిధిలోని రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి.. తుంబూరు దయాకర్ రెడ్డి నివాళులర్పించి, అన్నదానం చేశారు. ఖమ్మం రూరల్ మండలం ఎం. వెంకటాయపాలెం లో వైయస్సార్ విగ్రహానికి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో ఏదులాపురం మున్సిపల్ ఛైర్ పర్సన్ పోకబత్తిన అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ కిషోర్, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు తోట వీరభద్రం, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ యడ్లపల్లి సంతోష్, పాలేరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ కిరణ్ కుమార్, కౌన్సిలర్లు ఏనుగు స్వరూప, బానోత్ నాగేంద్రప్రసాద్, బానోత్ దివ్య, బుర్రా మహేష్, నాయకులు భానోత్ సునీల్, హరినాథ్, భూక్యా లాల్ సింగ్, సర్పంచ్ పాపా నాయక్, బత్తిని మహేష్, లింగా శ్రీనివాసరావు, తదితరులున్నారు.



## ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చిన మహానేత వైఎస్ఆర్

### ఏఎంసీ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ

**మొగుళ్ళపల్లి, సెప్టెంబర్ 2 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు క్యాతరాజు రమేష్ ఆధ్వర్యంలో. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. సందర్భంగా చిట్యాల ఏఎంసి వైస్ చైర్మన్. మొగుళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, పార్టీ నాయకులు, వై యస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మహమ్మద్ రఫీ మాట్లాడుతూ. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చిన మహానేత వై ఎస్ రాజశేఖర్ రెడ్డి, రైతులకు ఉచిత విద్యుత్ ఆరోగ్యశ్రీ ఫీజు రియంబర్స్ మెంట్ ఇందిరమ్మ ఇల్లు, పేదలు, రైతులు, విద్యార్థులు, సామాన్యుల కోసం ముఖ్యమంత్రిగా వై ఎస్ ఆర్ తీసుకున్న నిర్ణయాలు ప్రజల మనసుల్లో నిలిచిపోయేలా చేశాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము, జిల్లా ప్రధాన కార్యదర్శి మంద రవీందర్, బండి



సుదర్శన్ గౌడ్, రక్తాని గోపాల్ రావు, తక్కల్లపల్లి రాజు, ఆకుతోట కుమారస్వామి, నీరటి మహేందర్, ఎలేటి శివారెడ్డి, మేరుగు సురేష్, క్యాతరాజు లింగమూర్తి, పెంతల మధుకర్ రెడ్డి, కొడారి రాజు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాల అభివృద్ధి ప్రదాత వైయస్సార్

**శాయంపేట, సెప్టెంబర్ 2,(పీపుల్స్ డైరీ) :** బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించి వారిని అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. వై ఎస్ ఆర్ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు ,రైతులు ,విద్యార్థులు, మహిళల సంక్షేమశీ కోసం ఆయన అమలు చేసిన పథకాలు నేటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ హింగే భాస్కర్ ,మండల నాయకులు మారేపల్లి రవీందర్, చిందం రవి, దుబాస్ కృష్ణమూర్తి, వైనాల కుమారస్వామి, శానం కుమారస్వామి లడే రాజ్ కుమార్ రవిపాల్, పత్తి శీను, వరదరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆశయాలు కొనసాగిస్తాం

**చిట్యాల, సెప్టెంబర్ 2 (పీపుల్స్ డైరీ) :** చిట్యాల గ్రామ సర్పంచ్‌గా మండల విలేకరిగా పని చేసిన దివంగత సర్పంచ్ డాక్టర్ మాసు రాజన్న ఆశయాలను కొనసాగిస్తాం అని మాసు రాజన్న కుమారులు మాసు రమేష్ రాకేష్ అన్నారు. మాసు రాజన్న వర్ధంతి సందర్భంగా బుధవారం హన్మకొండలోని అనాధలకు మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వారి కుమారులు రమేష్ రాకేష్ మాట్లాడుతూ కీర్తిశేషులు డాక్టర్ మాసు రాజన్న సర్పంచ్ గా చిట్యాల గ్రామ అభివృద్ధికోసం ఎపుడు పరితపించే వారు అని విలేకరిగా 20 సంవత్సరాల పాటు పని చేయడం జరిగిందని ఆయన ఆశయాలను కొనసాగిస్తాం అన్నారు. మాసు రాజన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హన్మకొండ లోని అనాధలకు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.



## చిట్యాలలో వైఎస్సార్ వర్ధంతి వేడుకలు

**చిట్యాల, సెప్టెంబర్ 2 (పీపుల్స్ డైరీ) :** దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా చిట్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వైఎస్సార్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్ పాల్గొని వైయస్సార్ చిత్ర పటానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా వైస్ ప్రెసిడెంట్ పింగిలి జ్యోతి జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య జిల్లా కార్యదర్శి చిలుకల రాయకొమురు సర్పంచులు కాసం మాధవి రాజిరెడ్డి పర్లపల్లి రవి కొడారి ఓదెలు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్ మాజీ సర్పంచులు కొక్కుల సదానందం టౌన్ అధ్యక్షులు గంగాధర రవీందర్ మాజీ ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్ గడ్డం కొమురయ్య బుర్ర లక్ష్మణ్ గౌడ్ క్యాతం మార్కండేయ పింగిలి సతీష్ రెడ్డి ఆకుల రవీందర్ కొర్రి మైసయ్య సరిగొమ్ముల సదయ్య గుర్రపు నర్సయ్య ఏకు కిషన్ నవాబుపేట గ్రామ శాఖ అధ్యక్షుడు మోత్కూరి సాయికృష్ణ కైలాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు వేముల రాజుకుమార్ సర్వ శరత్ తీగల నాగరాజు మధు రంజిత్ అనిల్ నేరేళ్ల రవి పాల్గొన్నారు.



# ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలుచేసిన ఘనత కాంగ్రెస్‌దే

## పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



**గోవిందరావుపేట, సెప్టెంబర్ 2 (పీపుల్స్ డైరీ) :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గత పది సంవత్సరాలుగా ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రభుత్వ ఏర్పడి వెయ్యి రోజులో ప్రజలకు అందించిన ఘనత దక్కిందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధన సరి సీతక్క అన్నారు, బుధవారం వైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సీతక్క మాట్లాడుతూ మండలంలో ఇందిరమ్మ ఇల్లు 530 ఇళ్లను మంజూరు చేయడంతో పాటు గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డు లేక ఇబ్బందులు పడుతున్న అర్హులైన లబ్ధిదారులకు 1350 రేషన్ కార్డులు అందించడం జరిగిందని ఆమె అన్నారు, గత ప్రభుత్వం మంజూరు చేసిన అర్ధాంతంగా నిలిచిపోయిన ఇండ్ల నిర్మాణం అసంపూర్తిగా ఉండడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్ల పరితగా తినే పూర్తి చేసేందుకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు నిధులు మంజూరు చేయనున్నట్లు ఆమె తెలియజేశారు, మహిళలకు ఉచిత బస్సుప్రయాణం సౌకర్యం, గృహ జ్యోతి పథకాన్ని కూడా ప్రవేశపెట్టి ఉచిత విద్యుత్ సరఫరా ఇవ్వడం జరిగిందని అన్నారు, గత ప్రభుత్వం హయాంలో ఇవాని సన్న బియ్యం కాంగ్రెస్ ప్రభుత్వంహయాంలో ఇవ్వడం జరిగిందని ఆమె తెలియజేశారు, అర్హులైన వారందరికీ పెన్షన్ల మంజూరు ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఇవ్వడం జరిగిందని అన్నారు, మండలంలో అర్హులైన వారందరికీ రెండో విడత ఇందిరమ్మాయిలు మంజూరు చేయడం ప్రభుత్వం మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి ప్రజలకు హామీ ఇచ్చారు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై కొంతమంది లేనిపోని అపోహలు నమ్మవద్దని మండల ప్రజలకు ఆమె సూచించారు, ఈ సమావేశంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, ఎస్సీ, ఎస్టి, బీసీ సెల్ నాయకులు కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు,



## పార్థివదేహానికి నివాళులర్పించిన నాయకులు

**చిట్యాల, సెప్టెంబర్ 2 (పీపుల్స్ డైరీ) :** చిట్యాల మండల కేంద్రం రామ్ నగర్ కాలనీకి చెందిన కట్కూరి నర్సయ్య మంగళవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య అంబేద్కర్ యువజన సంఘం నాయకులతో కలిసి బుధవారం మృతుడు నర్సయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నే యుగంధర్ జిల్లా నాయకులు గుర్రపు రాజేందర్ మండల కోశాధికారి కట్కూరి రాజు మండల నాయకులు గురుకుంట్ల కిరణ్ రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ

**గణపురం, సెప్టెంబర్ 02 (పీపుల్స్ డైరీ) :** ఆరు గ్యారంటీల పేరుతో 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు గడుస్తున్నా వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని గణపురం మండల బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. బుధవారం మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేశారు. మహిళలకు రూ.2,500, వృద్ధులు, వితంతువులకు రూ.4 వేల పింఛన్, దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్, రైతు రుణమాఫీ, రైతు భరోసా, కళ్యాణలక్ష్మికి తులం బంగారం తదితర హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీలను విస్మరించి గత ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి ప్రజా సంక్షేమంపై దృష్టి సారించాలని, లేనిపక్షంలో ప్రజల పక్షాన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## గాంధీనగర్‌లో సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలి

**గణపురం, సెప్టెంబర్ 02 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండలంలోని గాంధీనగర్‌లో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని మాజీ పీఏసీఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మైలారం, గాంధీనగర్, కర్కపల్లి, లక్ష్మారెడ్డిపల్లి గ్రామాలకు గణపురం సబ్‌స్టేషన్ దూరంగా ఉండటంతో తరచూ విద్యుత్ కోతలు, లోవోల్టేజీ సమస్యలు ఏర్పడుతున్నాయని తెలిపారు. దీంతో రైతుల మోటార్లు కాలిపోతూ నష్టాలు వస్తున్నాయన్నారు. ప్రభుత్వం, కలెక్టర్, విద్యుత్ అధికారులు స్పందించి సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని, ఇందుకోసం నాలుగు గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు ఐక్యంగా కృషి చేయాలని కోరారు.

## జర్నలిస్టు ఐలయ్యకు పితృవియోగం



**మొగుళ్ళపల్లి, సెప్టెంబర్ 2 (పీపుల్స్ డైరీ) :** మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సీనియర్ జర్నలిస్టు కట్కూరి ఐలయ్య తండ్రి కట్కూరి నర్సయ్య మంగళవారం రాత్రి ఆకస్మాత్తుగా చనిపోవడం బాధాకరమైన విషయమని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మల సారయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఐలయ్య తండ్రి నరసయ్య మృతి ఆ కుటుంబానికి తీరని లోటని, ఆయన చేసిన సేవలను కొనియాడారు. నర్సయ్య మృతి పట్ల మొగుళ్ళపల్లి ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నర్సయ్యకు ప్రెస్ క్లబ్ కమిటీ తరపున తమ పూర్తి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ. బుధవారం నివాళులర్పించారు. ఈ విషయం తెలియడంతో ఐలయ్యను కమిటీ సభ్యులు విడివిడిగా చరవాణి ద్వారా పరామర్శించి మృతికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకుని ఓదార్చారు. కాగా కట్కూరి నరసయ్యతో ఆయన కుటుంబ సభ్యులు తీవ్ర దుఃఖసాగరంలో మునిగిపోయారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు నాసాని విద్యాసాగర్ రాళ్ల బండి శ్రీనివాస్, గుండారపు రమేష్, ఉప్పుల రవి కిరణ్, వేముల నవీన్, క్యాతరాజు రజినీకాంత్, చర్లపల్లి వెంకటేశ్వర్లు, పెద్దోజు దేవేందర్, చింతకింది రమేష్, తోకల వేణు,మంగళపల్లి శ్రీనివాస్, బండారి మహేష్, నిమ్మల భద్రయ్య, చెక్క శ్రీధర్, మురహరి మనోహర్, రాజు, హరీష్, వీరస్వామి, తిరుపతి పాల్గొన్నారు.

## అర్ధరాత్రి అగ్ని ప్రమాదం

### సర్పంచ్ చొరవతో తప్పిన ప్రమాదం



**మొగుళ్ళపల్లి, సెప్టెంబర్ 2 (పీపుల్స్ డైరీ) :** మండలంలో వరి గడ్డి వాముకు అగ్ని ప్రమాదం సంభవించడంతో తక్షణమే స్పందించిన గ్రామ సర్పంచ్ చాట్ల విజయ రవీందర్ మొగుళ్లపల్లి గ్రామానికి చెందిన తిప్పారపు బుచ్చన్నకు చెందిన గడ్డి వాము మంగళవారం అర్ధరాత్రి సమయంలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదానికి గురైంది. విషయం తెలుసుకున్న వెంటనే గ్రామ సర్పంచ్ చాట్ల విజయ రవీందర్ తక్షణమే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అగ్నిప్రమాదం మరింత విస్తరించకుండా ఉండేందుకు సర్పంచ్ అగ్నిమాపక శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ రాత్రి 11 గంటల నుంచి తెల్లవారుజామున 1 గంట వరకు సహాయక చర్యల్లో స్వయంగా పాల్గొన్నారు. అగ్నిమాపక సిబ్బందితో కలిసి మంటలను అదుపులోకి తీసుకురావడానికి తీవ్రంగా కృషి చేశారు. ప్రమాద సమయంలో అందుబాటులో ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించిన సర్పంచ్ చాట్ల విజయ రవీందర్‌ను స్థానికులు అభినందించారు.

# దొంగతనం కేసులో ముగ్గురు అరెస్ట్

### రూ. 10000 నగదు, బంగారం, వెండి స్వాధీనం - వివరాలు వెల్లడించిన సీఐ ముత్యం రమేష్




**నూగురు వెంకటాపురం, సెప్టెంబర్ 2(పీపుల్స్ డైరీ) :** వెంకటాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో 2025 సంవత్సరంలో వెంకటాపురం గ్రామ శివారులో ఉన్న ఇండియన్ ఆయిల్ బంక్ సమీపంలో ఉన్న సంకా వేమసుంధర్ ఇంట్లో జరిగిన దొంగతనం కేసులో బుధవారం పోలీసులు ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. ఈ కేసు విషయమై వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్ వెల్లడించిన కేసు వివరాలు ఇలా ఉన్నాయి. కేసు నెంబర్: 86/2025 యు/ఎస్ 331(3), 305 బిఎన్ఎస్ లో విచారణ అధికారి ఎస్సై కొప్పుల తిరుపతిరావు కేసును చేదించడానికి ఉపయోగించిన శాస్త్రీయ పద్ధతుల దృష్ట్యా వచ్చిన క్లూస్ మేరకు సిబ్బందితో పాటు పెట్రోలింగ్ నిర్వహిస్తూ నిందితుదిని పట్టుకోవడం జరిగినట్లు పేర్కొన్నారు. నిందితుడు పుప్పాల సాయి ప్రకాష్(41), చతిస్గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా,భూపాలపట్నం గ్రామానికి చెందిన వ్యక్తిగా, 13ఏప్రిల్2025న వెంకటా పురం పరిధిలోని ఇంటి తాళం పగలగొట్టి రూ.10000 నగదు, బంగారు, వెండి ఆభర ణాలు అపహరించిన ట్లు తెలిపారు. ఏటూర్ నాగారం ట్రాక్టర్ దొంగిలించిన కేసులో జైలుకు వెళ్లిన దబ్బకట్ల మనోజ్, విడుదల అయిన తర్వాత దొంగిలించిన సొత్తును అమ్మడానికి సహకరించమని కోరగా, దానికి ఒప్పుకొని అతనికి తెలిసిన శ్యామల శ్రీనివాస బాబుతో కలిసి, నిందితుడు మిగిలిన ఇద్దరినీ కలవడానికి వెంకటాపురం బస్‌స్టాండ్ వద్ద పోలీసులకు పట్టుబడ్డానని నేరం అంగీకరించి తన వద్ద ఉన్న దొంగిలించిన సొత్తును చూపించినట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ రూ.1,62,380గా ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటాపురం పోలిసులు మండల ప్రజలకు పలు సూచనలు చేశారు. ఇంటిని లాక్ చేసి బయటకు వెళ్లే సమయంలో ఇంట్లో విలువైన బంగారు, వెండి ఆభరణాలు, నగదును ఉంచకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నేరాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేసును ఛేదించటం లో ప్రతిభ కనబర్చిన ఎస్.ఐ కొప్పుల తిరుపతి రావు, సిబ్బంది వి.ప్రసాద్, ఎల్. బాల, రామకృష్ణలను సిఐ రమేష్ అభినందించారు.

## పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే చేయూత



**గణపురం, సెప్టెంబర్ 02 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండలంలోని ధర్మారావుపేట గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రూ.5 లక్షల సహాయం అందించేందుకు ముందుకు వచ్చారని ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు. ఆలయ నిర్మాణానికి అవసరమైన మరో రూ.5 లక్షల సహాయం అందేలా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. పెద్దమ్మతల్లి ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే చూపుతున్న చొరవ పట్ల ముదిరాజ్ కులస్తులు హర్షం వ్యక్తం చేశారు. ముదిరాజ్‌ల పట్ల ఎమ్మెల్యేకు ఉన్న అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసి ఆలయ నిర్మాణానికి సహకారం అందేలా కృషి చేసిన మండల అధ్యక్షుడు తాళ్లపెల్లి భాస్కర్ రావు, గ్రామ సర్పంచ్ పూజారి రాజేందర్ లకు ఆలయ కమిటీ తరపున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు ఆకుల రవీందర్ ముదిరాజ్, ఆకుల సదానందం, మాల సాంబయ్య, కమిటీ ప్రధాన కార్యదర్శి ఆకుల క్రిష్ణ స్వామి, సభ్యులు ఊరడి రాజయ్య, ఆకుల సంపత్, ఆకుల రవి, ఆకుల రమేష్ మామిడి, జితేందర్ రాజు, రాగల్ల మొండయ్య, ఆకుల బుచ్చయ్య, మర్రి నర్సయ్య, రాజోజ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం




**ఏన్కూర్, సెప్టెంబర్ 2 (పీపుల్స్ డైరీ):** ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల మూలపోచారం పాఠశాలలో తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థుల విద్యా ప్రగతి, హాజరు శాతం, క్రమశిక్షణ, వ్యక్తిగత అభివృద్ధి, పాఠశాల--ఇంటి సమన్వయం తదితర అంశాలపై తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చించారు. విద్యార్థులలో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడంతో పాటు, వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు పాఠశాల చేపడుతున్న కార్యక్రమాలను తల్లిదండ్రులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. నాగరాజు, డిప్యూటీ వార్డెన్ డిఎస్. నాగేశ్వరరావులు మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పనిచేయడం ఎంతో అవసరమని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి.శోభన్, బి.రవి,బి.సక్రాం, బి.సింగ్య, జే. నాగేశ్వరరావు,ఎం.చంద్రావు, పాయం శ్రీనివాస్, డి.వెంకటరమణ, బి.శారదాభాయి, హర్యానాయక్, ఉషశ్రీ, విద్యార్థుల తల్లిదండ్రులు మల్లేశ్వరరావు, గోపి, నాగమల్లేశ్వరి,మోహన్‌రావు, ప్రసాద్,బసవయ్య,ఎస్.రమేష్, రాములు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ పథకం ద్వారా రైతులకు శిక్షణ

**చిట్యాల, సెప్టెంబర్ 2 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని రైతువేదిక యందు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలవుతున్న వ్యవసాయ విస్తరణ సబ్-మిషన్ కింద రాష్ట్ర విస్తరణ కార్యక్రమాలకు మద్దతుగా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) పథకంలో భాగంగా పూర్వ జ్ఞాన గుర్తింపు మరియు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమము బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ముఖ్య అధికారులు మాట్లాడుతూ పూర్వ జ్ఞాన గుర్తింపు అనేది రైతులు తమ అనుభవం ద్వారా సంపాదించిన సంప్రదాయ మరియు ఆచరణాత్మక నైపుణ్యాలను అధికారికంగా గుర్తించి వాటిని మరింత మెరుగుపరిచే ఒక ప్రత్యేక శిక్షణా విధానం అన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం భూపాలపల్లి కోఆర్డినేటర్ డాక్టర్ కె మదన్ మోహన్ రెడ్డి ఎన్ఎం ఎన్ ఎఫ్ కో-ఆర్డినేటర్ మణికుమార్ వ్యవసాయ విస్తరణ అధికారులు చిర్ర సన్నీ గౌడ్ రమణకుమార్ సందీప్ మౌనిక మరియు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.




## పాఠశాల అభివృద్ధిలో వ్యాయామ విద్య ఉపాధ్యాయులే కీలకం

### స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మందల రవీందర్‌రెడ్డి

**భూపాలపల్లి, సెప్టెంబర్ 2 (పీపుల్స్ డైరీ) :** ఏడు మండలాల ఫిజికల్ ఎడ్యుకేషన్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని గొల్ల బుద్ధారం ఉన్నత పాఠశాలలో నిర్వహించామని గొల్ల బుద్ధారం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మందల రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో ప్రధానోపాధ్యాయుడి తర్వాత వ్యాయామ విద్య ఉపాధ్యాయులే కీలకమని విద్యార్థులలో సర్వతోముఖాభివృద్ధిని పెంపొందించ డంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఈ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాంప్లెక్స్ సమావేశం మొగుళ్ల పల్లి టేకుమట్ల చిట్యాల రేగొండ కొత్తపల్లి గోరి ఘన్పూర్ భూపాలపల్లి మండలాల నుండి వివిధ పాఠశాలలో వ్యాయామ విద్య ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న 30 మంది ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు ఫిజికల్ ఎడ్యుకేషన్ కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో ఆర్పీలుగా సూధం సాంబమూర్తి, నూకల లింగయ్య జి.విజిత, కే.సరిత, ఎస్సీఈఆర్టీ గైడెన్స్ ప్రకారం ఉపాధ్యాయులకు శిక్షణను అందించారు. ముఖ్య అతిథులుగా జిల్లా డివైఎస్ఓ చిర్రా రఘు ఎస్‌జి ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎల్ జైపాల్ ఎన్‌సిసి ఆఫీసర్ గుండెల్లి రాజయ్య జి సురేష్ బండి ప్రసాద్ స్వరూపారాణి ఆనంద్ సాంబరాజు మమత ఉమ సందీప్ రెడ్డి శ్రీ కోటి పృధ్వీరాజ్ రియాజ్ నవీన్ రమేష్ గఫూర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

# పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోర వైఫల్యం

### బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బల్లూరి తిరుపతిరావు



**మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 2 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలనను ఉద్దేశించి హామీలు అమలు చేయకపోతే ఉద్యమం తప్పదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బల్లురి తిరుపతిరావు అన్నారు. ఆయన బుధవారం మాట్లాడుతూ. ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలు, 420 హామీలు, 13 డిక్లరేషన్లంటూ ఊదరగొట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు పూర్తయినా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల దగా పాలనకు నిరసనగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ మాజీ చైర్పర్సన్ బిఆర్ఎస్ పార్టీ జయశంకర్ జిల్లా మాజీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ వెయ్యి రోజులైనా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. మహిళలకు నెలకు ఇరువై ఐదు వందలు ఆర్థిక సాయం, రైతు రుణమాఫీ, రైతుభరోసా, రైతుబీమా, రూ.500కే గ్యాస్ సిలిండర్, నిరుద్యోగులకు ఉద్యోగాలు, భృతి తదితర హామీలను ఏమయ్యాయని ప్రశ్నించారు. రైతులకు రూ.41 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి అరకొరగా అమలు చేశారని, రైతుబంధు విషయంలోనూ ఇచ్చిన మాట తప్పారని ఆరోపించారు. హామీలు అమలు చేయకపోతే ఉద్యమం ఉధృతం కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారుల మధ్య సమన్వయం కొరవడిందని, అంతర్గత విభేదాలతో పాలనను గాలికొదిలేశారని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకుండా అధికార పార్టీ నేతలు అంతర్గత కుమ్ములాటలతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com

# తాడోపేడో..

- దేనికైనా రెడీ అన్నట్టు సురేఖ సంకేతాలు...
- మళ్లీ కాక రేపిన మంత్రి వ్యాఖ్యలు...
- ముందు సీఎంపైనే చర్యలు తీసుకోండి...
- పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటానని ఎలా ప్రకటిస్తారు?
- ఎమ్మెల్యే అభ్యర్థిని ముందే డిసైడ్ చేస్తారా..?
- మంత్రులందరిపైనా అవినీతి ఆరోపణలు...
- చాలా మంది నాయకులు పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడారు...
- బీసీ బిడ్డనైనందుకే నాపై కక్ష : సురేఖ సంచలన వ్యాఖ్యలు

*ఢిల్లీ వేదికగా కొండా సురేఖ వ్యవహారం కొత్త మలుపు తీసుకుంది. తన పైన హైకమాండ్ చర్యలకు సిద్ధం అవుతున్న వేళ కొండా సురేఖ నేరుగా సీఎం రేవంత్ తో అమీ తుమీకి సిద్ధం అయ్యారు. తన పైన చర్యలు తీసుకునే ముందే రేవంత్ పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పార్టీ చీఫ్ ఖార్గేతో భేటీ అయిన కొండా ఆ తరువాత ఈ వ్యాఖ్యలు చేసారు. బీసీ కార్డు తెర మీదకు తీసుకొచ్చారు. తన పైన వేటు వేస్తే ఆ వెంటనే తీసుకోవాల్సిన నిర్ణయాలతోనూ సురేఖ సిద్ధం అయినట్లు తెలుస్తోంది.*

పీపుల్స్‌డైరీ–న్యూఢిల్లీ : తనపై చర్యలు తీసుకునే ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. పదేళ్లు తానే ముఖ్యమంత్రి అని రేవంత్ రెడ్డి ఎలా చెప్పుకుంటారని ఆమె తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసిన అనంతరం ఆమె మీడియాతో చిట్‌చాట్‌లో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీలో తనకు ఒక న్యాయం, ఇతరులకు ఇంకో న్యాయమా అని ఆమె నిలదీశారు. చాలామంది రెడ్డి నాయకులు బహిరంగంగా పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడినా ఎందుకు ఎలాంటి క్రమశిక్షణా చర్యలు తీసుకోలేదని అధిష్ఠానాన్ని ప్రశ్నించారు. బీసీ వర్గానికి చెందిన తనపై మాత్రమే ఎందుకు ప్రత్యేకంగా ఫోకస్ చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తనపై ఏమైనా చర్యలు తీసుకోవాలని చూస్తే రాష్ట్రంలోని బీసీలంతా ఏకమై తిరగబడతారని కొండా సురేఖ హెచ్చరించారు. రాజీనామా చేయాలని ఇప్పటివరకు తనను ఎవరూ అడగలేదని స్పష్టం చేశారు.

తన కుమార్తె మాట్లాడిన విషయానికి తనను ఎందుకు బాధ్యురాలిని చేస్తారని సురేఖ ప్రశ్నించారు. మహిళలు స్వేచ్ఛగా, స్వతంత్రంగా బతకాలని రాహుల్ గాంధీ చెబుతుంటే, నా బిడ్డ మాట్లాడిన దానికి నాపై ఎందుకు శిక్ష వేస్తారని నిలదీశారు. కేసీ వేణుగోపాల్ అపాయింట్‌మెంట్ ఇంకా దొరకలేదని, ఆయనను కూడా కలిసి పూర్తి వివరణ ఇస్తానని ఆమె పేర్కొన్నారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భట్టి విక్రమార్క భార్యపై కమీషన్ల ఆరోపణలు,



లెక్కలేనన్ని ఫిర్యాదులు వచ్చినా ఎందుకు ఎవరూ మాట్లాడటం లేదని ఆమె విరుచుకుపడ్డారు. కేబినెట్‌లోని చాలామంది మంత్రులు, సీనియర్ నేతలు ప్రభుత్వ పోకడలపై తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారని సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు.

సురేఖ వ్యాఖ్యలతో హైకమాండ్ ఏ చర్యలు తీసుకున్నా.. తాను సిద్ధంగానే ఉన్నట్లుగా సురేఖ సంకేతాలు ఇచ్చారు. ఈ వ్యాఖ్యల తరువాత సురేఖ పైన వేటు ఖాయమనే ప్రచారం సాగుతోంది. అదే జరిగితే సురేఖ సైతం తన నిర్ణయంతో సిద్ధమైనట్లు తెలుస్తోంది. సంచలన నిర్ణయం వైపే సురేఖ కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. దీంతో.. ఇప్పుడు సురేఖ ప్రశ్నల వేళ.. హైకమాండ్ వేచి చూసే ధోరణి తో ఉంటుందా.. చర్య తీసుకుంటారా అనేది ఆసక్తి కరంగా మారుతోంది.

# నిబంధనలు బేఖాతర్..!

- రోడ్డు ఆక్రమించి వాణిజ్య భవన నిర్మాణం
- అనుమతులు లేకుండా పనులు?
- ఖమ్మం ప్రధాన రహదారిపై అక్రమ కట్టడం
- జీడబ్ల్యుఎంసీ అధికారులతో బిల్డర్ కుమ్మక్కు
- నోటీసులు జారీ చేశామంటున్న అధికారులు
- అయినప్పటికీ బహుళ అంతస్తు కట్టడం కొనసాగింపు
- చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- కమిషనర్ దృష్టిసారించాలని వేడుకోలు

**పీపుల్స్‌డైరీ, నిఘా టీం (వరంగల్) :** గ్రేటర్ వరంగల్ అంటేనే తెలంగాణలో వేగంగా ఎదుగుతున్న పెద్ద నగరాల్లో రెండో స్థానంలో ప్రాధాన్యత పొందింది. విస్తరిస్తున్న ప్రధాన రహదారులు, సెంట్రల్ లైటింగ్‌తో పాటు విద్యా, వైద్య హబ్‌గా ఎదుగుతుండడంతో అనేకమంది వరంగల్‌కు వలసబాట పడుతున్నారు. దీంతో భారీ భవంతులు ఇటీవల కాలంలో నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. రియల్ ఎస్టేట్ రంగం కూడా ఊపందుకుంటోంది. ఈక్రమంలో బల్దియాలో అవినీతి, అక్రమాలు పేట్రేగిపోతున్నట్టు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రధానంగా వరంగల్ మున్సిపల్ పరిధిలో అనేక భవనాలకు అనుమతులు లేకుండానే నిర్మాణాలు కొనసాగుతున్నట్టు తెలుస్తుంది. బల్దియాలో టౌన్ ప్లానింగ్ విభాగంలో ఇలాంటి అవకతవకలు పదులు కాదు వందల సంఖ్యలో ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నామ మాత్రపు అనుమతులు... చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నిర్మాణాల్లో అనుమతులు తీసుకునే వారు కొందరైతే ఏదైతే అది అధికారులే మన వాళ్ళు మనం చెప్పినట్టు వింటారులే అన్నట్టు మరి కొందరు. అందులో రియల్ ఎస్టేట్ వ్యాపారులు బిల్డర్లుగా ప్రచారంలో ఉంటూ అధికారులతో మంతనాలు జరుపుతూ సిబ్బందికి పారితోషికాలు అందిస్తూ పనులు చక్కబెడుతున్నారు.

ఇక వివరాల్లోకి వెళితే ఖమ్మం ప్రధాన రహదారి ఉర్సు గుట్టకు అతి సమీపంలో అంతర్గత రోడ్డు ఆక్రమించి నిర్మాణం చేపడుతున్నారంటూ స్థానికులు బల్దియా అధికారులకు ఫిర్యాదు చేయటంతో సదరు యజమానికి నోటీసులు అందించినట్టు తెల్సింది. నోటీసులు అంటించిన లెక్కచేయకుండా నిర్మాణం చేపడుతున్నారని... తిరిగి ఫిర్యాదు చేయగా కనీసం అధికారులు స్పందించలేదని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయం పై ఫోన్ ద్వారా సంబంధిత గ్రేటర్ వరంగల్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారికి వివరణ కోరగా యజమానికి నోటీసులు అందించినట్టు తెలిపారు. అయినప్పటికీ నిర్మాణాలు చేపడుతున్నారని ప్రశ్నించగా సమాధానం లేదు. అధికారులు ఇలా ప్రజలు ఇచిన ఫిర్యాదులు లెక్కచేయకుండా బిల్డింగ్ యజమానులు బిల్డర్‌లతో చేతులు కలిపి అక్రమాలకు పాల్పడుతున్నారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నాలుగు అంతస్తుల మేడలో హాస్టల్‌లు, అనుమతులు లేకుండా బహుళ అంతస్తులు నిర్మిస్తున్న వారిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి బల్దియా ఆదాయానికి తూట్లు పొడుస్తు అక్రమార్జనకు అలవాటు పడిన అధికారులు, సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని స్థానికులు వేడుకుంటున్నారు.



# జీఎస్టీకి హైదరాబాదే వెన్నుముఖ

(మొదటి పేజీ తరువాయి)

వీరిలో దాదాపు 4 లక్షల మంది హైదరాబాద్‌లోనే ఉన్నారు. అంటే రాష్ట్రంలోని ప్రతి 10 మంది నమోదిత జీఎస్టీ చెల్లింపుదారుల్లో ఏడుగురు నగరానికి చెందినవారే. ఆగస్టులో తెలంగాణ మొత్తం రూ.4,341 కోట్ల జీఎస్టీ ఆదాయం సాధించగా.. అందులో హైదరాబాద్ నుంచే రూ.3,956 కోట్లు సమకూరాయి.

పన్ను చెల్లింపుదారుల సంఖ్యతో పోలిస్తే హైదరాబాద్ నుంచి వస్తున్న ఆదాయం గణనీయంగా అధికంగా ఉండటానికి నగరంలో అధిక విలువ కలిగిన ఆర్థిక కార్యకలాపాలు కేంద్రీకృతమై ఉండటమే ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఐటీ, ఐటీఈఎస్, ఔషధ, రియల్ ఎస్టేట్ రంగాలకు హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా ఉండటంతో పెద్ద మొత్తంలో పన్ను పరిధిలోకి వచ్చే వ్యాపార లావాదేవీలు జరుగుతున్నాయి. హైదరాబాద్‌లో ఒక్కో నమోదిత పన్ను చెల్లింపుదారుపై సగటు జీఎస్టీ వసూళ్లు సుమారు రూ.98,900గా ఉండగా.. రాష్ట్ర సగటు రూ.74,845గా ఉంది. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఐదు నెలల్లో తెలంగాణ పరోక్ష పన్నుల ఆదాయం కూడా బలమైన వృద్ధిని నమోదు చేసింది. ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు జీఎస్టీ, వ్యాట్ కలిపి రూ.36,636 కోట్ల ఆదాయం వచ్చింది. గత ఏడాది ఇదే కాలంలో నమోదైన రూ.31,477 కోట్లతో పోలిస్తే ఇది 16.39 శాతం అధికం. అంటే ఈ ఐదు నెలల్లో అదనంగా రూ.5,159 కోట్ల ఆదాయం సమకూరింది.

ఏప్రిల్–ఆగస్టు 2025లో రూ.17,414 కోట్లుగా ఉన్న జీఎస్టీ వసూళ్లు.. 2026లో రూ.20,862 కోట్లకు పెరిగాయి. 19.80 శాతం వృద్ధితో రూ.3,448 కోట్ల అదనపు ఆదాయం వచ్చింది. వ్యాట్ వసూళ్లు కూడా రూ.14,063 కోట్ల నుంచి రూ.15,774 కోట్లకు పెరిగి 12.16 శాతం వృద్ధిని నమోదు చేశాయి. ఆగస్టులోనూ జీఎస్టీ వసూళ్లు రూ.3,641 కోట్ల నుంచి రూ.4,341 కోట్లకు పెరగగా, వ్యాట్ ఆదాయం రూ.2,712 కోట్ల నుంచి రూ.3,193 కోట్లకు చేరింది. జీఎస్టీ, వ్యాట్ కలిపి నెలవారీ ఆదాయం రూ.7,534 కోట్లకు చేరింది.

# 125 ఏండ్ల రికార్డ్ బ్రేక్

(మొదటి పేజీ తరువాయి)

వాతావరణ శాఖ గణాంకాల ప్రకారం 1901 తర్వాత.. అంటే గత 125 సంవత్సరాలలో భారతదేశంలో నమోదైన అత్యంత వేడి కలిగిన ఆగస్టు నెలగా ఈ ఏడాది ఆగస్టు నిలిచింది. పగటి పూట ఎండలతో పాటు రాత్రి పూట కూడా సగటు కనిష్ట ఉష్ణోగ్రతలు అత్యధికంగా నమోదు కావడం గమనార్హం. ఉక్కపోత, తేమ శాతం తీవ్రంగా పెరగడంతో ఇళ్లల్లో ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు నిరంతరాయంగా నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. సాధారణంగా రాత్రిపూట కరెంట్ వాడకం తగ్గుతుందని భావిస్తారు, కానీ ఈసారి రాత్రివేళల్లో కూడా ఏసీల వాడకం విపరీతంగా పెరగడం విద్యుత్ డిమాండ్ ఒక్కసారిగా పెరిగిపోవడానికి ప్రధాన కారణమైంది.

కేంద్ర విద్యుత్ ప్రాధికార సంస్థ మరియు ఎన్ఎల్‌డీసీ లెక్కల ప్రకారం.. ఈ ఏడాది ఆగస్టులో గరిష్ట విద్యుత్ డిమాండ్ ఏకంగా 258.27 గిగావాట్లకు చేరింది. గత ఏడాది ఆగస్టులో నమోదైన 229.72 గిగావాట్లతో పోలిస్తే ఇది ఏకంగా 12.4 శాతం ఎక్కువ. ఇక మొత్తం కరెంట్ వినియోగం చూసుకుంటే 169.01 బిలియన్ యూనిట్లకు చేరుకుని 12.85 శాతానికి పైగా వృద్ధిని నమోదు చేసింది. మే నెలలో నమోదైన ఆల్ టైమ్ హై (270.82 +ఔ) తర్వాత, ఈ స్థాయిలో కరెంట్ డిమాండ్ పెరగడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

# కాంగ్రెస్ వెయ్యి రోజుల పీడ...

(మొదటి పేజీ తరువాయి)

పట్టి వెయ్యి రోజులు పూర్తయిందంటూ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీపై చార్జ్‌షీట్ విడుదల చేశామని తెలిపారు. రైతులు ధాన్యం కుప్పల మీద చనిపోతున్నారని.. నీళ్ల అడిగితే తెలంగాణ సీఎం రక్తం పారిస్తున్నారన్నారు. ఈ వెయ్యి రోజుల్లో ఎంతో మంది రైతులు చనిపోయారని ఆయన గుర్తు చేశారు.

రైతు బీమాను కూడా తెలంగాణ ప్రభుత్వం రద్దు చేసిందన్న కేటీఆర్, అన్నదాతల జేబులు కొట్టి రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ జేబు నింపుతున్నారని ఆరోపించారు. కాళేశ్వరంపై కక్ష రైతులకు శిక్షగా మారిందన్న కేటీఆర్, ఈ అంశంపై ప్రశ్నించిన ఇంజినీర్లను బెల్టుతో కొడతానని బెదిరిస్తున్నారంటూ ఆరోపించారు జాబులు అడిగితే లాఠీలతో కొడుతున్నారని.. ఉద్యోగాలు అడిగితే బావిలో దూకమంటున్నారంటూ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

రేవంత్ రెడ్డి చంద్రబాబు నాయుడికి చెంచాగిరీ చేస్తున్నారని దుయ్యబట్టిన కేటీఆర్.. చదువురాని వ్యక్తి చేతుల్లో విద్యాశాఖ వెళ్లి.. విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టిపోయిందని సీఎంపై నేరుగా విమర్శలు చేశారు. వైఎస్సార్ తెచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తమ హయాంలో కొనసాగించామని.. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ అడిగిన కాలేజీలను బెదిరిస్తున్నారని ఆరోపించారు. పథకాలు లేవు కానీ మూసీ నదికి కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేస్తామని చెబుతున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి ఈ వెయ్యి రోజుల పాలనలో రాష్ట్రం భ్రష్టుపట్టిపోయిందంటూ కేటీఆర్ విమర్శలు చేశారు.

# యూనియన్ బ్యాంకులో దళారుల దందా?

(మొదటి పేజీ తరువాయి)

రైతులను గుర్తించి, తమ ద్వారా మాత్రమే ప్రక్రియ పూర్తి చేయించుకోవాలని ఒత్తిడి చేస్తున్నారని పలువురు ఖాతాదారులు వాపోతున్నారు. దీనివల్ల బ్యాంకు సేవలను నేరుగా పొందాల్సిన రైతులు అదనపు ఆర్థిక భారాన్ని మోయాల్సి వస్తోందని అంటున్నారు.

**గ్రామాల్లోనూ విస్తరించిన దందా?**

కేసముద్రం మండలంలోని అర్పణపల్లి, కోరుకొండపల్లి, ఉప్పరపల్లి, కల్వల, గాంధీపురం, కాట్రపల్లి నారాయణపురం,కోమటిపల్లి తదితర గ్రామాల్లో కొందరు మధ్యవర్తులు రైతులను సంప్రదిస్తూ గోల్డ్, వ్యవసాయం, రుణాల రెన్యువల్ వ్యవహారాలు నడుపుతున్నారని రైతులు, గోల్డ్ ఖాతాదారులు ఆరోపిస్తున్నారు. తమ అవసరాలను ఆసరాగా చేసుకుని అధిక మొత్తంలో కమిషన్ వసూలు చేస్తున్నారని,




ఇప్పటికే పలువురు రైతులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల పాత్రపై అనుమానాలు?**

దళారులు అందించిన ఫైళ్లనే బ్యాంకు సిబ్బంది త్వరితగతిన పరిశీలిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. సాధారణ రైతులు బ్యాంకుకు వెళ్లినప్పుడు ప్రక్రియ ఆలస్యమవుతుండగా, మధ్యవర్తుల ద్వారా వచ్చిన ఫైళ్లకు మాత్రం ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలపై బ్యాంకు అధికారుల అధికారిక వివరణ వెలువడాల్సి ఉంది.

**సీసీ కెమెరాలున్నా చర్యలేవీ?**

బ్యాంకు ప్రధాన ద్వారం, పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ మధ్యవర్తుల కార్యకలాపాలపై అధికారులు దృష్టి సారించడం లేదని ఖాతాదారులు ఆరోపిస్తున్నారు. బ్యాంకు పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తుల కదలికలను సీసీ కెమెరాల ఫుటేజీ ద్వారా పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని వారు అంటున్నారు.

**ఉన్నతాధికారులు విచారణ చేయాలి**

గోల్డ్ రుణాల రెన్యువల్ పేరుతో రైతుల నుంచి అదనపు మొత్తాలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై బ్యాంకు ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని ఖాతాదారులు కోరుతున్నారు. గత కొంతకాలంగా జరిగిన గోల్డ్ రుణాల రెన్యువల్స్, సంబంధిత ఫైళ్ల పరిశీలన, బ్యాంకు సిబ్బంది––మధ్యవర్తుల మధ్య ఉన్న సంబంధాలపై విచారణ జరిపితే అసలు విషయం బయటపడుతుందని పేర్కొంటున్నారు. రైతులపై అదనపు ఆర్థిక భారం పడకుండా బ్యాంకు సేవలు నేరుగా, పారదర్శకంగా అందించాలని వారు కోరుతున్నారు. ఆరోపణలు నిజమైతే బాధ్యులపై బ్యాంకు ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# లిఫ్ట్ యాక్సిల్ ఎక్కడ?

- అయినా రోడ్డెక్కుతున్న బొగ్గు టిప్పర్లు!
- భద్రతా ప్రమాణాలకు తిలోదకాలు..
- భారీ వాహనాలతో ప్రజల ప్రాణాలకు ముప్పు?
- నిబంధనలు కాగితాలకే పరిమితమా..?
- రవాణా శాఖ తనిఖీలు ఎక్కడ?

మణుగూరు సెప్టెంబర్ 2 (పీపుల్స్ డైరీ) : బొగ్గు రవాణాలో వినియోగిస్తున్న భారీ టిప్పర్ల విషయంలో భద్రతా ప్రమాణాలపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. లిఫ్ట్ యాక్సిల్ లేకుండా భారీ సరుకు మోసే టిప్పర్లు రహదారులపైకి వస్తున్నట్లు కనిపిస్తుండటంతో, అసలు ఈ వాహనాలకు సంబంధించి నిబంధనలు ఏ మేరకు పాటిస్తున్నారన్నది చర్చనీయాంశంగా మారింది. భారీ లోడుతో రహదారులపై ప్రయాణించే వాహనాలకు యాక్సిల్ నిర్మాణం, టైర్లు, బ్రేకింగ్ వ్యవస్థ, అనుమతించిన బరువు, ఫిట్‌నెస్ తదితర భద్రతా అంశాలు అత్యంత కీలకం. అలాంటి వాహనాల్లో లిఫ్ట్ యాక్సిల్ లేకపోతే, అవి సంబంధిత రిజిస్ట్రేషన్, పర్మిట్ మరియు నిర్దేశిత సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అన్నది రవాణా శాఖ అధికారులు స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది.

**ప్రమాదం జరిగాక మేల్కొంటారా?**

బొగ్గు రవాణా పేరుతో భారీ వాహనాలు నిరంతరం రహదారులపై తిరుగుతున్న నేపథ్యంలో, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారా? అనుమతించిన సామర్థ్యానికి మించి లోడ్ చేస్తున్నారా? లిఫ్ట్ యాక్సిల్‌కు సంబంధించిన నిబంధనలు పాటిస్తున్నారా? అనే ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాలి. ప్రజల భద్రతతో ముడిపడిన విషయంలో నిర్లక్ష్యానికి తావుండకూడదు. ఫొటోల్లో కనిపిస్తున్న వాహనాలను అధికారులు స్వయంగా పరిశీలించి, వాటి యాక్సిల్ నిర్మాణం, ఫిట్‌నెస్, పర్మిట్, లోడ్ సామర్థ్యం తదితర అంశాలను తనిఖీ చేసి వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. “రోడ్డుపైకి రావడానికి వాహనానికి చక్రాలు ఉంటే సరిపోతుందా..? భద్రతా ప్రమాణాలు కూడా ఉండాల్సిందే కదా..!” అనే ప్రశ్న ఇప్పుడు అధికార యంత్రాంగం ముందుంది. మరి అధికారులు ఏమేరకు స్పందిస్తారో వేచిచూడాల్సిందే.



# మౌనం మర్మమేంటో?

**వార్తలు వచ్చాయి.. ప్రశ్నలు లేచాయి, అయినా అధికారుల పెదవులు మూసుకుపోయాయి. భూమి ఎవరిది? హక్కు ఎవరిది? బాధ్యత వహించాల్సిన వారు ఎక్కడున్నారు? ఆస్తులు కాపాడే బాధ్యత మీదే, సింగరేణి సంపద ప్రజల నమ్మకమే. అనుమతి ఉంటే పత్రాలు చూపండి, లేకుంటే చర్యలు ఎందుకు లేవో చెప్పండి! నిశ్శబ్దం ఎన్నాళ్లు.. సమాధానం ఎప్పుడో? నిజం వెలుగులోకి వచ్చే సమయం ఎప్పుడో? సింగరేణి భూమి అడుగుతోంది ఒక్క మాట... “నా హక్కుకు.. సమాధానం ఎక్కడ?”**

- వార్తలు వచ్చినా అధికారుల నిశ్శబ్దం...
- సింగరేణి స్థలంలో ప్రైవేట్ లారీలు
- ఎవరి అనుమతితో యార్డుగా వాడుతున్నారు
- నోటి మాట అనుమతేనా... లిఖితపూర్వక ఉత్తర్వులు ఎక్కడ?
- సింగరేణి ఆస్తుల పరిరక్షణపై నిర్లక్ష్యమా?



**మణుగూరు, సెప్టెంబర్ 2 (పీపుల్స్ డైరీ) :** సింగరేణి సంస్థకు చెందిన భూమిని ప్రైవేట్ లారీల యార్డుగా వినియోగిస్తున్నారనే అంశంపై గతంలో వార్తలు వెలువడినా.. ఇప్పటివరకు సంబంధిత అధికారుల నుంచి స్పష్టమైన స్పందన లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. సంస్థకు చెందిన విలువైన భూమి ప్రైవేట్ అవసరాలకు వినియోగిస్తున్నట్లయితే, దానికి సంబంధించిన అనుమతులు, నిబంధనలు, ఆర్థిక లావాదేవీలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

**సింగరేణి భూమిని ఎవరి అనుమతితో యార్డుగా వాడుతున్నారు?**

సింగరేణి సంస్థకు చెందిన భూమిని లారీలు నిలిపేందుకు, యార్డుగా ఉపయోగించేందుకు అనుమతి ఎవరు ఇచ్చారన్నదే ప్రధాన ప్రశ్నగా మారింది. ఈ భూమి వినియోగానికి సంబంధించి అధికారిక ఉత్తర్వులు ఉన్నాయా? ఏ అధికారి అనుమతి ఇచ్చారు? ఎంత విస్తీర్ణంలో భూమిని వినియోగిస్తున్నారు? ఎంతకాలంగా ఈ వినియోగం కొనసాగుతోంది? అనే వివరాలు బయటకు రావాల్సి ఉంది.

**నోటిమాట అనుమతేనా.. లిఖితపూర్వక ఉత్తర్వులు ఎక్కడ?**

భూమి వినియోగానికి సంబంధించి లిఖితపూర్వక అనుమతి, ఒప్పందం, లీజు లేదా ఇతర అధికారిక పత్రాలు ఉన్నాయా అనే దానిపై కూడా స్పష్టత అవసరం. కేవలం నోటిమాటతో సంస్థ భూమిని ప్రైవేట్ వాహనాల కోసం ఉపయోగించేందుకు అనుమతించి ఉంటే.. ఆ నిర్ణయానికి నిబంధనల పరంగా ఉన్న ఆధారం ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారుతుంది.

**భూమి వినియోగానికి అద్దె వసూలు చేస్తున్నారా?**

సింగరేణి భూమిని ప్రైవేట్ లారీల కోసం వినియోగిస్తున్నట్లయితే సంస్థకు అద్దె లేదా ఇతర రుసుముల రూపంలో ఆదాయం వస్తుందా? వస్తే ఎంత మొత్తంలో? ఆ మొత్తాలను అధికారికంగా సింగరేణి ఖాతాల్లో జమ చేస్తున్నారా? అనే అంశాలపై కూడా అధికారులు వివరాలు వెల్లడించాల్సిన అవసరం ఉంది. ఆదాయం లేకుండా భూమిని వినియోగించేందుకు అవకాశం కల్పించి ఉంటే దానికి కారణం ఏమిటన్నదీ పరిశీలించాల్సిన అంశమే.

**వార్తలు వచ్చినా చర్యలు ఎందుకు లేవు?**

ఈ వ్యవహారంపై ఇప్పటికే వార్తలు వెలువడినప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడం, భూమి వినియోగంపై తనిఖీ లేదా విచారణ చేపట్టారా లేదా అన్నది తెలియకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. సంస్థ ఆస్తులను పరిరక్షించాల్సిన బాధ్యత ఉన్న అధికారులు ఫిర్యాదులు, వార్తలపై స్పందించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాల్సిన అవసరం ఉంది.

**సింగరేణి ఆస్తుల పరిరక్షణపై నిర్లక్ష్యమా?**

సింగరేణి సంస్థకు చెందిన భూమి ప్రైవేట్ అవసరాలకు వినియోగిస్తున్న అంశంపై సమగ్ర విచారణ జరిపి, భూమి వినియోగానికి సంబంధించిన అనుమతులు, ఒప్పందాలు, రుసుములు, ఆదాయ వివరాలను వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. అసలు భూమి వినియోగానికి అనుమతి ఉందా? ఉంటే పత్రాలు ఎక్కడ? అనుమతి ఎవరు ఇచ్చారు? సింగరేణికి ఎంత ఆదాయం వచ్చింది? అనుమతులు లేకుంటే ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు? ఈ ప్రశ్నలకు సింగరేణి అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాస్తవాలను వెల్లడిస్తారా.. లేక ఈ వ్యవహారంపై మౌనం కొనసాగిస్తారా అనే విషయంపై వేచి చూడాలి.